



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

మంగళవారం 29 జూలై 2025 పేజీలు 13


# అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు...

## ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే కాలే యాదయ్య



శంకర్పల్లి మేజర్ న్యూస్ (జూలై 28) రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందిస్తుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. సోమవారం రోజున శంకర్పల్లి పట్టణ కేంద్రంలోని మనీ గార్డెన్స్ లో లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. శంకర్పల్లి మండల మరియు మున్సిపల్ లోని 157 మంది లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేశారు. అంతేకాకుండా 26 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. మిగతా 2లో

### కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో

# పాదయాత్ర, శ్రమదానం...

- హాజరు కానున్న తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్
- ఈ నెల 31 నుండి 6వ తేదీ వరకు కార్యక్రమాలు
- ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నుండి పరిగిలో ప్రారంభం

పరిగి. మేజర్ న్యూస్ (జూలై 28). ఏఐసీసీ ఆదేశాలతో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ రాష్ట్ర వ్యాప్త పర్యటనకు శ్రీకారం చుట్టారు. ఈ పర్యటనలో పాదయాత్ర మరియు శ్రమదానం కార్య క్రమాలు చేపట్టనున్నారు. ఈ నెల 31 నుండి వచ్చే నెల 6వ తేదీ వరకు ఏడు రోజుల పాటు మొత్తం 6 జిల్లాలలో పర్యటిం చనున్నారు. జిల్లాకు ఒక నియోజక వర్గం చొప్పున ఎంపిక చేసుకుని కార్యక్రమాలు ప్లాన్ చేసుకుంది కాంగ్రెస్ పార్టీ. మిగతా 3లో



మీనాక్షి నటరాజన్
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జి.

# ఎమ్మెల్యేవా వీధి రౌడీవా..!

- శిశుపాలుడిలా వంద తప్పులు పూర్తయ్యాయి
- మూడునెలల్లోపు నీకు తగిన శాస్తి
- ఎమ్మెల్యే పాడికౌశిక్ రెడ్డిపై ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ధ్వజం



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

2 లో

### రేషన్ కార్డులలో సాంకేతిక లోపాలను

# వెంటనే సరిదిద్దాలి : సబితా రెడ్డి

- అధికార యంత్రాంగం నిష్పక్షమంగా స్పందించి ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించాలి
- రేషన్ కార్డులు స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తో పాటు కాంగ్రెస్ నేతలు
- బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్లో రేషన్ కార్డులు మొత్తం1322 పంపిణీ



బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 28): రేషన్ కార్డుల మార్పులు చేర్పులు అటకెక్కిపోయిన అంశాన్ని మీ సేవ కేంద్రాల చుట్టూ ప్రజలు తిరుగుతున్న తతంగం ముగించాలి, వాటిలో సాంకేతిక లోపాలు వెంటనే సర్దిద్దాలని స్థానిక నియోజకవర్గం శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవ ర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రజాభవన్‌లో ఏర్పాటు చేసిన రేషన్ కార్డుల పంపిణీ ప్రత్యేక కార్యక్రమంలో మిగతా 2లో

# ఆరోగ్య సమస్యలు ఎదురైతే వెంటనే చికిత్స పొందండి

- కలెక్టర్ మను చౌదరి సూచన
- మూసాపేట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆకస్మిక తనిఖీ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూలై 28): ప్రజలు స్వచ్ఛ తపై దృష్టి సారించాలి. ఆరోగ్య సమ స్యలు తలెత్తి నప్పుడు సమీప ఆరోగ్య కేంద్రాలను వెంటనే సంప్రదించాలి. ప్రజలకు పూర్తి అవగాహన కల్పించి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి పేర్కొన్నారు. మిగతా 3లో




# కథ, స్క్రీన్‌ప్లే, డైరక్షన్ ఎవరు..?



జర్నలిస్టు వాహనాన్ని ధ్వంసం చేసిన దుండగులు (ఫైల్ ఫోటో)

- అసలు విషయం ఎందుకు గోప్యం
- జర్నలిస్టు వాహనంపై దాడి వెనక జరిగిందేమిటి
- పక్షం రోజులైనా నిందితుడి జాడలేదు
- పోలీసుల తీరుపై సర్వత్రా విమర్శలు

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (జులై 28) : దుండగలు వచ్చారు... అర్ధరాత్రి సమయంలో జర్నలిస్టు ఇంటి పక్కన నిలిపిన వాహనాన్ని ధ్వంసంచేశారు.. దర్జాగా తమ దారిన వారు వెల్లిపోయారు. పోలీసులు వచ్చారు.. తమదైన శైలిలో విచారణ చేశారు. ఇదంతా జరిగి పదిహేను రోజులు గడచిపోయింది. ఇప్పటిదాకా వాహనంపై దాడి చేసింది ఎవరు ? ఏ కారణంతో చేశారు అనేది తేలలేదు. జర్నలిస్టులపై దాడులను సీరియస్‌గా తీసుకుంటామని ప్రభుత్వం చెపుతున్నా పోలీసుల తీరు మాత్రం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా మారింది. జర్నలిస్టుల పరిస్థితి ఇలా ఉంటే సామాన్యుల సంగతి ఏమిటన్నది ప్రస్తుతం ఎదురవుతున్న ప్రశ్న షాద్‌నగర్ సీనియర్ జర్నలిస్టు ఇంటి వద్ద నిలిపిన వాహనాన్ని ధ్వంసం చేసిన ఘటనలో నేటికి నిందితులెవరో బయటకు తెలియలేదు. ఒక్కసారి ఘటన పూర్వాపరాలు పరిశిలిస్తే... షాద్‌నగర్ పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్టు ఖాజాపాషాకు చెందిన థార్ వాహనం ఇంటి పక్కన నిలిపి ఉండగా ఈ నెల 13న అర్ధరాత్రి కొందరు దుండగులు దాడి చేసి ధ్వంసం చేశారు. ఈ విషయమై మరుసటి రోజు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు స్వీకరించిన తరువాత ప్రొహిబీషనరీ ఎస్ఐ సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ నిర్వహించారు. ఈ సందర్భంగా అనుమానితులు, వరుసగా రాజకీయ పార్టీలకు సంబందించి రాసిన కథనాలు వంటి సంఘటనలను ఆరాతీశారు. సీన కట్ చేస్తే....ఈ సంఘటన విషయంలో నేటి వరకు ఎలాంటి చర్యలు పోలీసుల ద్వారా బయటకు రావడం లేదు. సంఘటన అనంతరం టిడిపి పోలిట సభ్యులు బక్కని నర్సింహులు, ఎమ్మెల్సి నవీన రెడ్డితో పాటు, కాంగ్రెస్ నాయకులు బాబర్,రఘు, బీజేపి నాయకులు అందెబాబయ్య. పీవిఆర్, కార్మిక నేత పినపాక ప్రభాకర్, సిపిఎం నాయకులు ఎన్ రాజు, బీఆర్‌స్ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, జర్నలిస్టు సంఘాల నాయకులు చాలా మంది జరిగిన సంఘటన నేపథ్యంలో సదరు జర్నలిస్టును పరామర్శించారు. ఇప్పటికీ బీఆర్‌ఎస్ నాయకులు కేసు విచారన ఏమయ్యింది అంటూ ప్రశ్నిస్తున్నారు. కానీ పోలీసులు మాత్రం ఇప్పటి దాకా దీనిపై ఎలాంటి ప్రకటన చేయలేదు. అసలు పట్టణంలో ఏం జరుగుతుంది..? కేసు పురోగతి ఎందుకు ప్రశ్నార్ధకమవుతుందనే అనుమానాలు వెల్లడవుతున్నాయి. వాహనంపై దాడి జరిగింది మరి మనిషిపై దాడి జరిగినా పరిస్థితి ఇదేనా అంటూ పోలీసులపై పలు విమర్శలు వినిపిస్తున్నాయి. నేటి వరకు ఈ కేసు మిస్టరీగా ఉండటం పలు విమర్శలకు, అనుమానాలు అవకాశం కల్పిస్తుంది. అంతకు ముందు కొంతమంది నాయకులు సదరు జర్నలిస్టు రాసిన కథనాల విషయమై మనసులో పెట్టుకుని దాడులు చేశారా? వృత్తి పరంగా శత్రువులు ఎవరైనా దాడికి ఉసిగొల్పారా ? అనే అంశాలు తేలాల్సి ఉంది. ఇటీవల సదరు జర్నలిస్టు పోలీస్ స్టేషన్‌లో చేసిన ఫిర్యాదులు కూడా ఏటూ తేలకుండా ఉన్నాయనే విషయం స్పష్టమవుతుంది. ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులపై దాడులు జరుగుతున్న తరుణంలో ఈ దాడి జరిగిఉంటుందా లేక షాద్‌నగర్ నియోజకవర్గంలో ఓ రాజకీయ పార్టీ లేవనెత్తుతున్న అనుమానాల నేపథ్యంలో దాడి చేశారా అనేది పోలీసులు తేల్చాల్సి ఉంది. అసలు ఈ దాడికి కథ, స్క్రిన్‌ప్లే, డైరక్షన్ ఎవరు అనే పూర్తి విషయాలు పోలీసులు నిగ్గుతేల్చి నియోజకవర్గ ప్రజలకు తెలియజేయాల్సిన సందర్భం, అవసరం ఎంతైనా ఉంది.

## టీ యూ ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జెనిగె విష్ణువర్ధన్ నివాసంలో బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షుడు చీమ

తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( జులై 28) : తెలంగాణ ఉద్యమకారుడు, టీ యూ ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జెనిగె విష్ణువర్ధన్ నివాసంలో నిర్వహించిన బోనాల వేడుకలలో టీ యూ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొంతం యాది రెడ్డి, ఉమ్మడి నల్గొండ ఇంచార్జ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజయ్య, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కారింగుల నరేందర్ గౌడ్, బీఎస్పీ నాయకులు ఎల్బీనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ గువ్వల సాయి, రామకృష్ణ ముదిరాజ్, రాష్ట్ర మున్సిపల్ కార్మికుల అధ్యక్షులు చిత్రం సురేష్, రాజ్ న్యూస్ రిపోర్టర్ అడ్ల జగన్,టీ యూ ఎఫ్ మున్సిపల్ అధ్యక్షుడు అందెకర్ బాబులాల్ ,లక్ష్మణ్ ముదిరాజ్, తెలంగాణ ఉద్యమకారులు పాల్గొని వారి ఆతిథ్యాన్ని స్వీకరించారు.



# అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు...



**మొదటిపేజీ తరువాయి...** ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహర్నిశలు కష్టపడుతున్నారని అన్నారు. ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటివరకు జిల్లాలో 6770 మంది కి కొత్త రేషన్ కార్డులు,16582 మందికి కొత్త కార్డులు అప్రూవల్ అయ్యాయని వారు తెలిపారు. 78,000 మంది తమ పేర్లను అదనంగా కార్డులలో నమోదు చేసుకున్నారని తెలిపారు. ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ చేవెళ్ల నియోజకవర్గం లో 1562 మందికి కొత్త రేషన్ కార్డులు అప్రూవల్ కాగా,600 కొత్త రేషన్ కార్డులు అందించామని, 8000 మంది కొత్తగా రేషన్ కార్డులలో పేర్లు నమోదు చేసుకున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టామని అన్నారు. రాష్ట్రంలో గత పది సంవత్సరాలలో ప్రజలకు రేషన్ కార్డులు అందించలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం కొత్త రేషన్ కార్డులు అందించామని అన్నారు. నియోజకవర్గంలో ఇప్పటివరకు 7000 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని తెలిపారు. ఇల్లు మంజూరైన వారు వెంటనే ఇందిరమ్మ ఇల్లు కట్టుకోవాలని, కట్టుకొని వారికి 45 రోజుల గడువు తర్వాత వాటిని ఇతరులకు కేటాయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో చంద్రకళ, ఎండిఓ వెంకయ్య గౌడ్, ఎమ్మార్వో సురేందర్, డిప్యూటీ ఎమ్మార్వో బాలకృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ గోవిందమ్మ గోపాల్ రెడ్డి, వైస్ చైర్మన్ కాశటి మోహన్, నాయకులు వెంకట్ రెడ్డి, గోపాల్, చంద్రమౌళి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



### రేషన్ కార్డులలో సాంకేతిక లోపాలను

# వెంటనే సరిదిద్దాలి





**మొదటిపేజీ తరువాయి...** మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డితో పాటు టి యు ఎఫ్ ఐ డి సి ముఖ్య అతిథులుగా హాజరై వారి చేతుల మీదగా లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేశారు. బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 1003 మంది, జల్ పల్లి మున్సిపాలిటీలో 319 మంది, మొత్తము1322 మందికి అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా రెడ్డి మాట్లాడుతూ...మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాయకత్వంలో గత పదేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా 6,42,000 రేషన్ కార్డులు జారీ చేయబడ్డాయి అని తెలిపారు. ప్రత్యేకంగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోనే 90,000 రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఇది ఒక నిరంతర ప్రక్రియ. ప్రభుత్వాలు మారినా పేదల సంక్షేమం ఆగకూడదు, ప్రతి అర్హుడికి న్యాయం జరిగేలా కార్యక్రమాలు కొనసాగాలిని అన్నారు. పలు సాంకేతిక లోపాల కారణంగా రేషన్ కార్డుల మార్పులు, చేర్పులు అటకెక్కిపోయిన అంశాన్ని ఆమె వెల్లడిస్తూ..మీ సేవ కేంద్రాల చుట్టూ ప్రజలు తిరుగుతున్న తతంగం ముగించాలి అన్నారు. సాంకేతిక లోపాలను వెంటనే సరిదిద్దాలి, సవరించిన కార్డులకు రేషన్ వస్తే గానీ వారికి ఉపశమనం ఉంటుందన్నారు. అధికార యంత్రాంగం నిష్పక్షమంగా స్పందించి ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించాలి సబితా రెడ్డి అని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిసీ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి, సహకార సంఘం బ్యాంక్ చైర్మన్ మర్రి నరసింహారెడ్డి, మున్సిపల్ కమిషనర్ సరస్వతి, గడ్డన్నారం మార్కెట్ డైరెక్టర్ బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, బాలాపూర్ మండల డిప్యూటీ తహసీల్దార్ మణిపాల్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేవా వీధి రౌడీవా..!

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (జులై 28): బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడికౌశిక్ రెడ్డిపై షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పదునైన మాటలతో విరుచుకు పడ్డారు. సోమవారం షాద్‌నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపుకార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఘాటుగా స్పందించారు. పార్టీ నాయకుల మెప్పుకోసం నీచమైన బాష మాట్లాడుతూ పాడికౌశిక్ రెడ్డి ఎమ్మెల్యేగా కాకుండా వీది రౌడీలా ప్రవర్తిస్తున్నాడని మండిపడ్డారు. శిశుపాలుడిలా పాడి కౌశిక్‌రెడ్డివి వంద తప్పులు పూర్తయ్యాయని మరో మూడు నెలల్లో నీకు తగిన శాస్తి జరుగుతుందన్నారు. రాజకీయ విలువలను పూర్తిగా విస్మరించి సీఎం రేవంత్‌రెడ్డిపై దుష్ప్రచారం చేస్తున్న కౌశిక్‌రెడ్డి తీరు మార్చుకోకపోతే తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. రోజులు గడుస్తునా కొద్ది బీఆర్ఎస్ నాయకులు అధికారానికి దూరమయ్యామనే ఆవేదనలో బజారు శునకాల్లా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. బార్యా పిల్లల్ని అడ్డంగా పెట్టుకుని ఎమ్మెల్యేగా గెలిచిన పాడి కౌశిక్‌రెడ్డి మళ్ళీ అదే ప్రయత్నం చేస్తున్నాడని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ రెడ్డిపై లేని పోని విమర్శలు చేస్తున్న పాడి కౌశిక్‌రెడ్డిపై చట్టప్రకారమే చర్యలు తీసుకుంటామన్నారు. కాంగ్రెస్ కార్యకర్తల సహనాన్ని పరీక్షించవద్దని వారికి కోపం వస్తే తట్టుకోలేవని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రంలో రాచరిక పాలన, దొరల పాలన అంతమయ్యిందని, కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటును బీఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేక పోతున్నారన్నారు. తెలంగాణ సెంటిమెంటును అడ్డంపెట్టుకుని అందలం ఎక్కిన కేసిఆర్, అతని కుటుంబం పదేళ్లు రాష్ట్రాన్ని దోచుకున్నారని అందుకే వారిని ప్రజలు ఇంటికి పంపారన్నారు. మరోసారి నక్కజిత్తులు ఉపయోగించి అదికారం చేజిక్కించుకోవాలనే తాపత్రయంలో బీఆర్ఎస్ నాయకులు ఉన్నారని విమర్శించారు. సత్యహరిశ్చంద్రుల్లా మాట్లాడుతున్న ప్రతిపక్ష నాయకులు రాష్ట్రంలొ డ్రగ్స్ మూలాలకు ఆద్యులెవరో తెలుసుకోవాలన్నారు. గల్లీ గల్లీలో బె ల్టుషాపులు ఏర్పాటు చేసి రాష్ట్రాన్ని మద్యం మయంగా మార్చారన్నారు. డ్రగ్స్‌కు బానిసై పట్టుబడి కోర్టుద్వారా పరీక్షలు చేయవద్దని ఆర్డర్ తెచ్చుకున్నది ఎవరని ప్రశ్నించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు కృష్ణారెడ్డి, జంగా నర్సింహ్మ యాదవ్, రాజు, శ్రీకాంత్ రెడ్డి, బాల్‌రాజ్‌గౌడ్, హరేందర్ రెడ్డి, సుదర్శన్ గౌడ్, చెంది తిరుపతి రెడ్డి, బాల్‌రాజ్ గౌడ్, పురుషోత్తం రెడ్డి, అగ్గనూరి భస్వం, శ్రీనునాయక్, నెహ్రూ నాయక్, అశోక్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అనుమతుల్లేని నిర్మాణాలు కీసరలో కన్వెన్షన్ హాల్, రాంపల్లిలో ప్రైవేట్ స్కూల్ బిల్డింగ్

**● జిల్లా కలెక్టరేట్ ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన గ్రామస్థులు ● మున్సిపాలిటీల పరిధిలో అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి**



అనుమతులు లేని అక్రమ నిర్మాణాలపై కలెక్టరేట్‌లో పిర్యాదు..

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (జూలై 28):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండలంలోని దమ్మాయిగూడ, నాగారం మున్సిపాలిటీల పరిధిలో అనుమతులు లేకుండానే రెండు కీలక నిర్మాణాలు జరుగుతున్నాయని గ్రామస్తులు జిల్లా కలెక్టర్‌కు సోమవారం జరిగిన ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. కీసర గ్రామ సర్వే నంబరు 311లో భారీ కన్వెన్షన్ హాల్ నిర్మాణం జరుగుతుండగా, రాంపల్లి గ్రామ సర్వే నంబర్లు 381 నుంచి 385 వరకు ఉన్న లక్ష్మీనగర్ ప్రాంతంలో ప్రైవేట్ పాఠశాల భవనం నిర్మాణం కొనసాగుతోందని వారు తెలిపారు.ఇవి పూర్తిగా మున్సిపల్ అనుమతులు లేని నిర్మాణాలేనని పేర్కొంటూ, సంబంధిత మున్సిపల్ కమిషనర్లకు ఇప్పటికే పలు మార్లు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి నిర్ణయాత్మక చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. "గతంలో కొద్ది నిర్మాణాలను తొలగించామని చెప్పినా, మిగతా పనులు మాత్రం నిర్భ్రాంతగా కొనసాగుతూనే ఉన్నాయి. నోటీసులతో తప్ప మరేదీ చేయడం లేదు," అని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

అంతేకాక, మున్సిపాలిటీల పరిధిలోని ఇతర ప్రాంతాల్లోనూ అనుమతులు లేకుండా ఇళ్ల నిర్మాణాలు, అలాగే మంజూరైన అనుమతులకు విరుద్ధంగా భారీ షెడ్లు, గోదాముల నిర్మాణాలు విచ్చలవిడిగా కొనసాగుతున్నాయని గ్రామస్తులు వివరించారు. వీటన్నిటిపై సమగ్ర విచారణ జరిపి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వానికి నష్టం కలిగించే అక్రమ నిర్మాణాలను నిరోధించాలని వారు జిల్లా కలెక్టర్‌ను కోరారు.

# ప్రభుత్వంపై నిందలేస్తే ఊరుకునేది లేదు...

**● అభివృద్ధిలో అందరూ కలిసి రావాలి ● కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురేందర్**



**పూడూర్ మేజర్ న్యూస్ (జులై 28):** ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు ప్రభుత్వంపై బురద జల్లితే సహించేది లేదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురేందర్ పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని లాల్ పహాడ్ నుండి తురక ఎనికె పల్లి వరకు నిర్మిస్తున్న బిటి రోడ్డు పనులు స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు.పనిచేసే ప్రభుత్వంపై బీజేపీ నాయకులు పనికట్టుకొని బురదజల్లే ప్రయత్నం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కంకల్ నుండి అంగడిచిట్టం పల్లి వరకు బిటి రోడ్డు పనులు త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని తెలిపారు.ప్రతిపక్షాలు ప్రభుత్వంపై నిరాధారణ ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు. స్థానిక ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి సహకారంతో ఈ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేక బిజెపి నాయకులు ప్రభుత్వంపై నిందలేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు రఘునాథరెడ్డి, డిసిసి కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శిలు అజీమ్ పటేల్,శ్రీనివాస్ నాయకులు ప్రభాకర్, జైపాల్ రెడ్డి,రవి,వెంకటేష్,, శ్రీకాంత్, మల్లేష్,అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాలను సందర్శించిన బాలల హక్కుల పరిరక్షణ

**కమిషన్ సభ్యురాలు గోగుల సరిత వెంకటేష్**



**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(జూలై, 28):** ఘట్‌కేసర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు గోగుల సరిత వెంకటేష్ సోమవారం ఘట్కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు మామిండ్ల ముత్యాలు యాదవ్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె పాఠశాలలోని విద్యార్థులతో మమేకమై వారితో ఆప్యాయంగా సంభాషించారు. విద్యార్థుల చదువు పట్ల ఆసక్తి, పాఠశాలలో అందిస్తున్న సదుపాయాలు, మధ్యాహ్న భోజనం నాణ్యత వంటి అంశాలను సమీక్షించారు.

ఈ సందర్భంగా గోగుల సరిత వెంకటేష్ మాట్లాడుతూ, "బాలల విద్య, ఆరోగ్యం, భద్రత కోసం ప్రభుత్వం పలు చర్యలు చేపడుతోందని ప్రతి పిల్లవాడు చదువులో ముందుకు సాగి మంచి భవిష్యత్తు సాధించాలని సూచించారు. ఆమె పిల్లలకు పరిశుభ్రత ప్రాముఖ్యతను వివరించి, చేతులు కడుక్కోవడం, శుభ్రంగా ఉండటం, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు.సభ్యురాలు ఉపాధ్యాయులతో సమావేశమై పాఠశాల బోధన విధానాలు, సదుపాయాలు, పిల్లలకు అందించే రక్షణ చర్యలపై చర్చించారు. అవసరమైన చోట మరింత సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఈ సందర్శనలో రాజు తదితరులు పాల్గొన్నారు. పాఠశాల అభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తామని వారు పేర్కొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో

# పాదయాత్ర, శ్రమదానం...

మొదటిపేజీ తరువాయి...

**పరిగి నియోజక వర్గం పాదయాత్ర షెడ్యూల్....** పరిగి నియోజకవర్గంలో ఈ నెల 31న సాయంత్రం 4:00 గంటలకు పరిగి మండలం రంగాపూర్ గ్రామం నుండి పరిగి పట్టణం వరకు పాదయాత్ర, పల్లె నిద్ర ఉదయం శ్రవదానం అనంతరం పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, జిల్లాకు చెందిన ఇంచార్జ మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, రాష్ట్రస్థాయి ముఖ్య నేతలు, సీనియర్ నాయకులు పాల్గొంటారు. కార్యక్రమం విజయవంతం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ నిమగ్నమైంది.



**NOTE**

28th July 2025

**Ms. Meenakshi Natarajan ji**, In-Charge of AICC for Telangana and **Shri B. Mahesh Kumar Goud**, MLC & PCC President will participate in **PADAYATRA AND SHRAMADAANAM** programs from July 31 to August 6, 2025.

**SCHEDULE OF PADAYATRA AND SHRAMADAANAM**

| Combined District | Assembly Constituency | Date | Time | Program |
|---|---|---|---|---|
| Rangareddy Dist. | Pargi AC | 31 July 2025 | 05:00 PM | Padayatra |
| | | | | Night Halt |
| | | 01 August 2025 | 11:00 AM 03:00 PM | Shramadaanam and Workers' Meeting |
| Medak Dist. | Andhol (SC) AC | | 05:00 PM | Padayatra |
| | | | | Night Halt |
| | | 02 August 2025 | 11:00 AM 03:00 PM | Shramadaanam and Workers' Meeting |
| Nizamabad Dist. | Armur AC | | 05:00 PM | Padayatra |
| | | | | Night Halt |
| | | 03 August 2025 | 11:00 AM 03:00 PM | Shramadaanam and Workers' Meeting |
| Adilabad Dist. | Khanapur (ST) AC | | 05:00 PM | Padayatra |
| | | | | Night Halt |
| | | 04 August 2025 | 11:00 AM 03:00 PM | Shramadaanam and Workers' Meeting |
| Karimnagar Dist. | Choppadandi (SC) AC | | 05:00 PM | Padayatra |
| | | | | Night Halt |
| | | 05 August 2025 | 11:00 AM 03:00 PM | Shramadaanam and Workers' Meeting |
| Warangal Dist. | Wardhannapet (SC) AC | | 05:00 PM | Padayatra |
| | | | | Night Halt |
| | | 06 August 2025 | 11:00 AM 03:00 PM | Shramadaanam and Workers' Meeting |

**Shri M.S. Raj Thakur**, MLA, **Shri Shankar Naik**, MLC, **Shri DR. Kethoori Venkatesh**, **Smt. Juluru Dhanalaxmi and Shri Dr. Puli Anil Kumar** will officiate as **Coordinators** for the above said **PADAYATRA AND SHRAMADAANAM** programs from July 31 to August 6, 2025.

## ఆరోగ్య సమస్యలు ఎదురైతే

# వెంటనే చికిత్స పొందండి

మొదటిపేజీ తరువాయి...



ఆరోగ్య సేవల వివరాలు అడిగి తెలుసుకుంటున్న.. కలెక్టర్ మనుచౌదరి

సోమవారం జిల్లాలోని కూకట్‌పల్లి మండలం మూసాపేటలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ మను చౌదరి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డాక్టర్ సీ. ఉమా గౌరీతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పలు విభాగాలను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. ఆన్‌లైన్ ఓపి రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్, రోజూ ఎంతమంది ఓపి పేషంట్లు వస్తున్నారు? ఏఎన్సీ, బీపీ, మధుమేహం వంటి రోగుల పరీక్షలు క్రమం తప్పకుండా జరుగుతున్నాయా? ఇంటింటి ఫీవర్ సర్వేలు నిర్వహిస్తున్నారా? డెంగ్యూ పరీక్షలు ఎలా చేస్తున్నారు? అని వివరంగా అడిగి తెలుసుకున్నారు. వైద్యులచే వాడే మందులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఎక్స్ పైరీ డేట్లు తప్పనిసరిగా పరిశీలించాలని సూచించారు. టిబి, లెప్రోసీ, ఎన్‌సిడి కేసుల వివరాలు అడిగి తెలుసుకొని, వాటిపై నిరంతర గమనికలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం ల్యాబ్‌ను పరిశీలించిన కలెక్టర్, రోజూ ఎన్ని రకాల టెస్టులు చేస్తున్నారో తెలుసుకున్నారు. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బోర్డు పేరు ప్రజలకు స్పష్టంగా కనిపించేలా ఏర్పాటు చేయాలని మెడికల్ ఆఫీసర్‌కు కలెక్టర్ ఆదేశాలు ఇచ్చారు.

# ఇందిరమ్మ ఇండ్ల పనులకు భూమి పూజ

**● ఇండ్ల ప్రొసీడింగ్ అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్లోళ్ల రాఘవేందర్ రెడ్డి**



**దోమ, మేజర్‌న్యూస్(జులై 28):** దోమ మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో పరిగి ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి కృషి వల్ల మహాలక్ష్మి ఇండ్ల ప్రొసీడింగ్ ఇస్తూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని భూమి పూజచేసిన మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్లోళ్ల రాఘవేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేందర్ రెడ్డి, కావాలి గోవర్ధన్, సున్నల కృష్ణ, భాభ్య, సుర్కవెంకటేష్, శంకర్, సుర్కమలయ్య, సుర్క రాఘువులు, గ్రామ నాయకులు తదితరులు పాలుగోన్నారు.

# మున్సిపాలిటీ అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తాం



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 28) ః చేవెళ్ల మున్సిపాలిటీ అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామని చేవెళ్ల సహకార సంఘం చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి, చేవెళ్ల మాజీ సర్పంచ్ శైలజాఆగిరెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని

**–చేవెళ్ల సోసైటి చైర్మెన్ వెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచ్ శైలజాఆగిరెడ్డి**

మల్కాపూర్ వార్డులో నీటి సమస్య పరిష్కరించేందుకు స్వంత డబ్బులతో సోమవారం బోరు వేయించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ....మల్కాపూర్ వార్డులో నీటి సమస్య ఉందని గ్రామస్తులు తమ దృష్టికి తీసుకురావడంతో బోరు వేయించడం జరిగిందన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధికి తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని వెల్లడించారు. బోరు వేయించిన చేవెళ్ల సహకార సంఘం చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి, చేవెళ్ల మాజీ సర్పంచ్ శైలజాఆగిరెడ్డిలను వార్డు సభ్యులు శాలువతో సన్మానించారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచులు శేరి శివారెడ్డి, రెడ్డిశెట్టి మధుసూదన్‌గుప్తా, రమేష్‌గౌడ్, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్‌యాదవ్, చేవెళ్ల సోసైటి డైరెక్టర్ పైండ్ల మధుసూదన్‌రెడ్డి, మాజీ మండల యూత్ అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, మండల కార్యదర్శి ఖదీర్, నాయకులు సాయికిరణ్‌గౌడ్, గయాసోద్దీన్, చోటు, ఫారూక్ తదితరులు ఉన్నారు.

# కేశంపేటలో కొత్త విద్యుత్ లైన్ ఏర్పాటు

**– పనులు ప్రారంభించిన మాజీ జడ్పీటిసి తాండ్ర విశాలశ్రావణ్‌రెడ్డి**

కేశంపేట, మేజర్‌న్యూస్ (జులై 28): కేశంపేట మండల కేంద్రంలో లోవోల్టేజి సమస్య నివారణకు కొత్తగా ఏర్పాటు చేయతలపెట్టిన విద్యుత్ లైన్ ఏర్పాటు పనులను సోమవారం మాజీ జడ్పీటిసి తాండ్ర విశాలశ్రావణ్‌రెడ్డి, స్థానిక మాజీ సర్పంచ్ శ్రీధర్‌రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా యెన్నం శ్రీధర్‌రెడ్డి మాట్లాడూతూ గ్రామంలో లోవోల్టేజీ సమస్యను నివారించేందుకు 25 లక్షల రూపాయలతో కొత్తగా విద్యుత్ స్థంభాలు, విద్యుత్ కండక్టర్ వైర్, ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేసేందుకు పనులు ప్రారంభించామని, ఈ పనులకు నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు ఆయనతో పాటు కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నో ఏండ్ల క్రితం ఏర్పాటు చేసిన విద్యుత్ లైన్ కొత్తగా పనులు ప్రారంభించడం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏడీ రవీందర్, ఏఈ ఈశ్వర్, తాసీల్దార్ ఆజం అలీ, ఏఎంసీ డైరెక్టర్ భాస్కర్‌గౌడ్, పంచాయితీ కార్యదర్శి విద్యావతి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గూడ వీరేష్, మహిళ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు అనసూయమ్మ, నాయకులు శ్రావణ్‌రెడ్డి, సురేష్‌రెడ్డి,




కరుణాకర్‌రెడ్డి, మధుసూధన్‌రెడ్డి, సురేష్, పర్వతాలు, హరీష్‌రెడ్డి, మల్లేష్, భీమయ్య, మహేష్‌గౌడ్, కుమ్మరి నవీన్, సరికొండ రమేష్, శ్రీకాంత్‌రెడ్డి, మంగళి శంకర్, రమణారెడ్డి, లతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# సమస్యలపై అడిషనల్ కలెక్టర్‌కి వినతి పత్రం



మహేశ్వరం,మేజర్‌న్యూస్(జూలై28): తుమ్మలూరు గ్రామానికి చెందిన పలు సమస్యలపై రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం అదనపు కలెక్టర్ ప్రతిమసింగ్‌కు గ్రామ యువకులు వినతి ప్రతం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..

కాంట్రాక్టర్ నిర్లక్ష్యం, అధికారుల అలసత్వం వలన ఇంకా దాదాపు 500 మీటర్స్ రోడ్డు పనులు పెండింగ్ లోనే వదిలేసారని, ఈ పెండింగ్‌లో ఉన్న రోడ్డు పూర్తిగా గుంతలమయం అవ్వడంతో వాహనాలు వెళ్లలేని పరిస్థితి ఏర్పడిందని అన్నారు.సంబంధిత అధికారులకి, కాంట్రాక్టర్ కి, జిల్లా అధికారులతో మాట్లాడిన ఎలాంటి స్పందన లేకపోవడంతో, రోడ్డు వలన గ్రామ ప్రజలు పడుతున్న ఇబ్బందుల గురించి వివరించి త్వరగా రోడ్డు సమస్య పరిష్కారం అయ్యేలా కృషి చేయాలనీ కోరడం జరిగింది.

గతంలో పూర్తి చేసి రోడ్డు పనులకి సంబందించి కూడా సేఫ్టీ గార్డ్స్, హెచ్చరిక బోర్డులు ఇంకా పెండింగ్ లో ఉన్నాయని వెంటనే పనులు కూడా పూర్తి చేయాలనీ తెలిపారు.అడిషనల్ కలెక్టర్ స్పందిస్తు సంబంధిత జిల్లా జిల్లా అధికారులతో మాట్లాడి రోడ్డు సమస్య వెంటనే పరిష్కారం అయ్యేలా చూస్తానని హామీ ఇవ్వటం జరిగింది.

★తుమ్మలూరు ప్రభుత్వ పాఠశాలలో బయో సైన్స్ టీచర్ కోసం వినతి : తుమ్మలూరు ప్రభుత్వ పాఠశాలలో గత సంవత్సరం సైన్స్ టీచర్ బదిలీ అవ్వడంతో ఆ టీచర్ పోస్ట్ లో ఇంతవరకు ఎవ్వరిని నియమించడంలేదని, పాఠశాలలో సైన్స్ టీచర్ లేకపోవడంతో విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారని విద్యార్థుల తల్లితండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సైన్స్ టీచర్ కి సంబందించిన సమస్యని కూడా గ్రామ యువకులు అడిషనల్ కలెక్టర్ ప్రతిమ సింగ్‌కి వివరించటం జరిగింది.

గత సంవత్సరం నవంబర్ నెలలో సైన్స్ టీచర్ బదిలిపై వెళ్లిపోయారని అప్పటి నుండి టీచర్ పోస్ట్ ఖాళీగా ఉండటంతో పాఠశాల విద్యార్థుల సమస్యని అర్థం చేసుకున్న అడిషనల్ కలెక్టర్ వెంటనే అధికారులతో మాట్లాడి డెప్యూటేషన్ పైన సైన్స్ టీచర్ ని తుమ్మలూరు పాఠశాలకి పంపించాల్సిందిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో యువకులు కటికెల యాదగిరి, గట్టగళ్ల శ్రీను, కోమిడి కళ్యాణ్ రెడ్డి, మహమ్మద్ అబ్రార్ తదితరులు పాల్గొన్నారు.

# జైపాల్‌రెడ్డి రాజకీయ జీవితం నేటి తరానికి ఆదర్శం

★టీపీసీసీ ప్రధానకార్యదర్శి ఏనుగు జంగారెడ్డి

★ జైపాల్‌రెడ్డి సమాధి వద్ద నివాళ్ళర్పించిన జంగారెడ్డి, రాకేష్ గౌడ్



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూలై 28): మాజీ కేంద్ర మంత్రి, దివంగత సూదిని జైపాల్‌రెడ్డి రాజకీయ జీవితం నేటి తరానికి ఆదర్శం అని టీపీసీసీ ప్రధానకార్యదర్శి ఏనుగు జంగారెడ్డి కొనియాడారు. జైపాల్‌రెడ్డి 6వ వర్థంతి సందర్భంగా సోమవారం నగరంలోని పీవీఎన్‌ఆర్ మార్గ్‌లోని ఆయన స్మారక స్థూపం వద్ద జంగారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఇంద్రకంటి రాకేష్ గౌడ్‌లు పుష్పగుచ్చం ఉంచి నివాళ్ళర్పించారు. ఈసందర్భంగా జంగారెడ్డి మాట్లాడుతూ... ప్రజా సమస్యలపై రాష్ట్ర, దేశ రాజకీయాలలో తనవంతు పాత్ర పోషించారని గుర్తు చేశారు. ఉత్తమ పార్లమెంటేరియన్‌గా గుర్తింపు తెచ్చుకుని, తెలంగాణ రాష్ట్ర సాధ నలో విలువైన సలహాలు సూచనలు చేశారని తెలిపారు. ఆయన రాజకీయ జీవితం నేటి తరానికి ఆదర్శమని జంగారెడ్డి అన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న సేవలు

**అభినందనీయం : మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి**




గండిపేట్, మేజర్ న్యూస్ (జులై 28) ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు స్వచ్ఛంద సంస్థలు తరగతులను నిర్మించడంతోపాటు వారికి పాఠ్యపుస్తకాలు బ్యాగులను పంపిణీ చేయడం అభినందనీయ విషయమనిబండ్లగూడ జాగీర్ మున్సిపాల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి వెల్లడించారు. సోమవారం హైదర్‌షాకోట్ ప్రాథమిక పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు ఎస్ ఏ .గ్లోబల్ సంస్థ ఉచితంగా బ్యాగ్ లను పంపిణి చేశారు. ఈ కార్యక్రమానికి మాజీ డిప్యూటీ మేయర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ మేరకు మాజీ డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు ప్రభుత్వ పాఠశాలలను ఎంచుకొని పేద విద్యార్థులకు వారు చేస్తున్న సహాయ సహకారాలు అభినందనీయమన్నారు. ఎస్ ఏ. గ్లోబల్ సంస్థ విద్యార్థులకు బ్యాగులు అందజేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వారిని శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మానసిక దైర్యమే కాపాడుతుంది

**ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి**



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (జులై 28): మానసికర దైర్యం ఎంతో ముఖ్యమని, కొన్ని సందర్భాలలో దైర్గ్యమే మనను ఆపదల నుండి కాపాడుతుందని మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన మీడియా జర్నలిస్టు ఖాజాపాషా(లడ్డూ)ను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రమాదానికి కారణమైన విషయాలను అడిగి తెలుసుకున్నారు. వాహనాలు నడిపించే సమయంలో మనతో పాటు ఎదరుగా వచ్చే వారు సైతం నిబందనలు పాటిస్తేనే ప్రమాదాలు జరగవన్నారు. వాహనాలు నడిపే సమయంలో చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ యుగందర్, మహదేవ్‌పూర్ రవీందర్ రెడ్డి, బీఆర్ఎస్ యువ నాయకులు దినేశ్ సాగర్, శివచారి, కాట సుధీర్, గుట్టరాజు, బాదేపల్లి గోపాల్‌గౌడ్, రవీందర్ రెడ్డి, తుప్పర రవీందర్, లింగారెడ్డిగూడ వీరేశ్‌గౌడ్, జర్నలిస్టులు జాకీర్ హుస్సేన్, రాజేశ్, ఆంజనేయులు, నర్సింహ్మారెడ్డి, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రావణమాసం శివాలయంలో పూజలు

జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూలై 28):శ్రావణమాసం సందర్భంగా జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయంలో మొదటి సోమవారం పూజలు నిర్వహించడం జరిగిందని సామాజిక సంఘకర్త ఘనాటే రాజు అన్నారు. ఈ మేరకు ఆలయ పూజారి ఆయనను ఘనంగా సత్కరించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం రాజు మాట్లాడుతూ. గత ఆషాడ మాసంలో బోనాల సందర్భంగా శ్రీరామ కాలనీలో కొలువై దీరిన అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆ తల్లి అనుగ్రహం పొంది కాలనీ ప్రజలకు మంచి చేకూరాలని కోరుకున్నానని తెలిపారు. ప్రస్తుతం శ్రావణమాసం ప్రారంభం కావడంతో శ్రీరామ కాలనీలో గల శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయంలో పూజలు నిర్వహించడం జరిగిందన్నారు.



# మూత బడుతున్న వాటర్ ఫిల్టర్‌లు...

- నీరు గారుతున్న ప్రభుత్వ లక్ష్యం
- పట్టించుకోని అధికారులు




అప్పట్లో ప్రధాన మంత్రి కళ్యాణ యోజన ద్వార పెట్టిన బోర్డు




పెద్దేముల్ మండల మదనంత పూర్‌లో పనిచేయక మూలకు చేరిన వాటర్ పీల్టర్ యంత్రం

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (జులై 28)**: ప్రతి ఒక్కరికి శుద్ధి నీరు అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం గ్రామ పంచాయతీలల్లో ఏర్పాటు చేసిన వాటర్ ఫీల్టర్ (శుద్ధి యంత్రాలు) నిర్మించిన ఆరు నెలలకే మూలకు చేరాయి. 2019లో ప్రధాన మంత్రి ఖనిజ క్షేత్ర కళ్యాణ్ యోజన పథకం ద్వార పెద్దేముల్ మండలానికి సుమారు 30కి పైగా ఫీల్టర్ శుద్ధి యంత్రాలు మంజురు చేసింది. ఓ ఫీల్టర్‌కు ప్రభుత్వం సుమారు రూ. 2.50లక్షల వ్యయంతో గ్రామ పంచాయతీల్లో ఏర్పాటు చేసింది.వాటిని ఉపాధి హమి అధికారులు సమక్ష్యంలో పూర్తి అయ్యాయి. నేడు సుమారు 10 గ్రామ పంచాతీలల్లో పనులు చేయడం లేదు. ప్రస్తుతం దీష్టి బోమ్మలుగా మారాయి. మండల అధికారులు పట్టించుకోక పోవడంతో గ్రామీణ ప్రజలు శుద్ధి నీటికి దూరం అవుతున్నారు. కొన్ని గ్రామాల ప్రజలు మూడు కిలో మీటర్ల దూలో ఉన్న వాటర్ ఫీల్టర్ వద్దకు వెళ్లి నీరు తెచ్చుకుంటున్నామని అంటున్నారు.

పెద్దేముల్ మండలంలో 37 గ్రామ పంచాయతీలు ఉన్నాయి.సుమారు జనాభా సుమారు 35వేలకు పైగా ఉంది.పల్లెల్లో ప్రజలకు శుద్ధి నీరు అందించాలన్న లక్ష్యంతోప్రభుత్వం రెండు గ్రామ పంచాతీలకు మినహా అన్ని గ్రామ పంచాయతీలకు వాటర్ ఫీల్టర్‌ను మంజురు చేసింది. కొన్ని గ్రామాలల్లో మూడు నెలలకు మూలకు చేరగా, మిగిత గ్రామాలల్లో 50 శాతంకు పైగా పనిచేయడం లేదు. నాసి రకంగా ఉండటంతో బిగించిన మున్నాళ్లకే పాడయ్యాయని పలు గ్రామాల ప్రజలు అంటున్నారు. వాటిని మరమ్మత్తులు చేయాలన్న సుమారు 50 వేలకు పైగా నిధులు అవసరం ఉందని, పంచాయతిల్లో నిధులు లేక వాటిని మరమ్మత్తులు చేయించడం లేదని ఆయా గ్రామాల పంచాయతి కార్యదర్శులు ద్వార తెలస్తుంది.దీంతో ప్రభుత్వ ధనం పక్కదారి పడుతుంది.వర్షాకాలంలో నైన బాగుచేయాలని, శుద్ధి నీరు అందించాలని పలు గ్రామాల ప్రజలు అధికారులను కోరుతున్నారు. ప్రభుత్వం వాటి మరమ్మత్తులకు ప్రత్యేక నిధులు మంజురు చేయాలని అంటున్నారు.

**నాసిరకంగా ఉన్నాయి...**

ప్రధాన మంత్రి ఖనిజ క్షేత్ర కళ్యాణ్ యోజన పథకం ద్వార ఫీల్టర్‌లు నాసి రకంగా ఉన్నాయిన పలు గ్రామాల ప్రజలు అంటున్నారు.అప్పట్లో కాంట్రాక్టర్‌లు ఎవరో వచ్చి బిగించి పోయారు తప్ప వారు ఎవరు అధికారులు కూడ సరైన సమాదానం ఇవ్వడం లేదని అప్పట్లో సర్పంచ్‌లు పలు మార్లు వాపోయారు.రూ. 2.5లక్షలు ఖర్చు పెట్టె బదులు పంచాయతీలకు అనుమతులు ఇస్తే అప్పట్లో సర్పంచ్‌లు వాటిని బాద్యులు ఉండేదని పలు గ్రామాల ప్రజలు అంటున్నారు.కనీసం సంబందిత అధికారులు వాటి గురించి పట్టించుకోక పోవడం సిగ్గు చేటని పలు గ్రామాల ప్రజలు మండి పడుతున్నారు.ముఖ్యంగా మండల అధికారులు వాటి గురించి పట్టించుకున్న దఖళాలు లేవని పలు గ్రామాల ప్రజలు అంటున్నారు. ఇప్పటికైన ప్రభుత్వం వాటిని పట్టించుకోని మరమ్మత్తులు చేయించి శుద్ధి నీరును అందించాలని జనగాం, రుక్మాపూర్, మదనంతపూర్, బుద్దారం, గాజీపూర్, గోట్లపల్లి, హన్మాపూర్, ఇందూరు, ఆత్మూర్‌తో పాటు పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# కల్తీ కల్లు బాధితులకు నష్టపరిహారం చెల్లించాలి - సిపిఎం డిమాండ్

## కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా... : ప్రజావాణి లో వినతిపత్రం సమర్పణ




కల్తీ కల్లు బాధితుల న్యాయం కొరకు ప్రజావాణిలో వినతిపత్రం..

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూలై,28):** కూకట్పల్లి మండల పరిధిలోని హైదర్‌నగర్, ఎల్లమ్మబండ, భాగ్యనగర్ కాలనీ, ఇంద్రానగర్, ఇంద్రా హిల్స్ తదితర బస్తీల్లో కల్తీ కల్లు తాగి 14 మంది మృతి చెందడం, వందలాది మంది అనారోగ్యానికి గురవడాన్ని గమనించి బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం కూకట్పల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఐ. రాజశేఖర్, మండల కార్యదర్శి ఎం. శంకర్, నేతలు పల్లి ధర్మారావు, కృష్ణా నాయక్, బి. రాములు, వి. లక్ష్మి, పతిరావు, జె. మల్లేశ్, తమ్మినేని కృష్ణారావు, రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కల్లు కాంపౌండ్లలో అల్ఫా జోలం, క్లోరోఫామ్, డైజోఫామ్ వంటి మత్తు పదార్థాలను మురికినీటిలో కలిపి కల్తీ కల్లు తయారు చేసి అమ్మడం వల్లే ఈ విషాదం చోటుచేసుకుం దన్నారు. మృతులంతా రోజూ కూలి చేసుకునే నిరుపేద లు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్సకు లక్షల రూపాయలు ఖర్చువుతున్నా, వారికి ప్రభుత్వం నుంచి ఎటువంటి మద్దతూ అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.



**సిపిఎం డిమాండ్లు ఇలా ఉన్నాయి:**

కల్తీకల్లు తాగి మృతి చెందిన కుటుంబాలకు రూ. 30 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలి, చికిత్స పొందుతున్న బాధితులకు ఒక్కొక్కరికి రూ. 5 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి, కల్తీ కల్లు తయారుచేసిన యాజమాన్యాలపై హత్య నేరం కింద కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలి, రాష్ట్రవ్యాప్తంగా కల్తీ కల్లును నిషేధించాలి, బస్తీల్లో ప్రజలకు కల్తీ కల్లు వల్ల కలిగే ప్రమాదాలపై అవగాహన సదస్సులు నిర్వహించాలి, కల్లు కాంపౌండ్లపై ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం ఎక్సైజ్ శాఖ తనిఖీలు చేయాలి, కల్తీ కల్లు తయారీకి ఉపయోగించే రసాయనాలను నిషేధించాలి, నూనె, పాలు, అల్లం పేస్ట్, కారం, బిర్యానీ, ఫాస్ట్ ఫుడ్ వంటి ఆహార పదార్థాల్లో కల్తీని అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలి.ధర్నా అనంతరం ప్రజావాణి లో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బాధితులు నాగరాజు, వెంకటేష్, రాణి, రవి, భీమ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాలకు
# అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

### డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి



లబ్ధిదారునికి ప్రోసిడింగ్ అందిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూలై 28)**
నిరుపేద కుటుంబాలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందని డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని నిరుపేద కుటుంబానికి చెందిన బండి కృష్ణయ్యకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి ప్రోసిడింగ్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పేదోడి సొంతింటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యుడు కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య గౌడ్, మాజీ ఎంపిటిసి సిహెచ్.ఆనందం, మార్కెట్ కమిటీ డైరెక్టర్. రామచంద్రయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాగని ఎల్లయ్య, ఐలగారి.కృష్ణయ్య, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొమ్ము శ్రీనివాస్, యువ నాయకులు పి.బాలకృష్ణ, యువజన కాంగ్రెస్ తాలూకా జనరల్ సెక్రెటరీ కె.భాను ప్రకాష్, నాగని మురళి తదితరులు పాల్గొన్నారు.

## నేడు కుల్కచర్లలో రౌండ్ టేబుల్ సమావేశం

### పిఎన్‌పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్



**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూలై 28)**: నేడు కుల్కచర్ల మండల కేంద్రంలోని విజయచంద్ర ఫంక్షన్ హాల్లో ఉదయం 11 గంటలకు మండల విద్య వనరుల అభివృద్ధి కోసం రౌండు టేబుల్ సమావేశం నిర్వహించడం జరుగుతుందని పిఎన్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఘణపురం రాఘవేందర్ గౌడ్ పేర్కొన్నారు. సోమవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ... ఈ సమావేశానికి అఖిలపక్ష నాయకులు మండల యువజన సంఘాల నాయకులు ఈ కార్యక్రమానికి హాజరై విజయ వంతంచేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు గుండుమల్ల నర్సింలు, కొండా అంజి, చంద్రయ్య, భాస్కర్, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## బిజెపి పార్టీ జడ్పిటిసి
## మండల ఎన్నికల ఇన్చార్జిగా వెంకటయ్య



**ధారూర్,మేజర్ న్యూస్ (జూలై 28):** మండల కేంద్రంలోని స్టార్ ఫంక్షన్ హాల్‌లో బిజెపి పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎన్నికల ఇన్చార్జిలుగా జడ్పిటిసి ఎన్నికల మండల ఇన్చార్జిగా రుద్రారం వెంకటయ్యను నియమించారు. ఎంపీటీసీల మండల ఇన్చార్జిగా నరేందర్ రెడ్డిని నియమించినట్లు వికారాబాద్ జిల్లా పార్టీ అధ్యక్షుడు డాక్టర్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో వడ్ల నందు సమక్షంలో ఏకగ్రీవంగా నియమించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు రాజు నాయక్,సీనియర్ రాష్ట్ర నాయకుడు మండల ప్రబారి శివరాజ్,జిల్లా నాయకుడు పాండుగౌడ్, వివేకానంద రెడ్డి, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ కావాలి అంజయ్య,రాజేందర్ గౌడ్,రమేష్ కుమార్,ప్రధాన కార్యదర్శిలు రఘుగౌడ్ కావలి గోపాల్ మాజీ సర్పంచులు మండల కార్యకర్తల సమక్షంలో ఎన్నుకున్నారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం
29 జూలై 2025

# విలువల వైతాళికులు దివంగత సూధినికి ప్రముఖుల నివాళులు

▶▶ హైద్రాబాద్ నెక్లెస్‌రోడ్డులో ఘనంగా సూధిని జైపాల్‌రెడ్డి 6వ వర్ధంతి ▶▶ హాజరై నివాళులర్పించిన కేంద్ర మాజీ మంత్రి పల్లంరాజు, రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి, ఎమ్మెల్యే కసిరెడ్డి, వివిధ ప్రాంతాల ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు ▶▶ వివరాలు వెల్లడించిన మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 28): విలువలతో కూడిన రాజకీయాలు సల్పి జాతీయస్థాయిలో మాడ్గులకు ప్రత్యేక గుర్తింపు తెచ్చిన కేంద్ర మాజీ మంత్రి, ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డుగ్రహిత దివంగత సూధిని జైపాల్‌రెడ్డి 6వ వర్ధంతి కార్యక్రమాన్ని సోమవారం హైద్రాబాద్ నెక్లెస్‌రోడ్డులోని జైపాల్‌రెడ్డి స్మృతిస్థల్ వద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగిందని మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి కేంద్ర రక్షణశాఖ మాజీ మంత్రి పల్లంరాజు, రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, టిపిసిసి కార్యదర్శి సూధిని రాంరెడ్డి, మాడ్గుల మాజీ జడ్‌పిటిసి గౌరవరం ప్రభాకర్‌రెడ్డి, మాడ్గులతో పాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల కాంగ్రెస్ నాయకులు, సూధిని అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి జైపాల్‌రెడ్డి స్మృ స్థల్ ఎదుట పుష్పాంజలి ఘటించి నివాళులర్పించినట్లు ఆయన వివరించారు. అనంతరం జైపాల్‌రెడ్డి జీవితచరిత్ర పుస్తకాన్ని కేంద్ర రక్షణశాఖ మాజీ మంత్రి పల్లంరాజు, రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిలు ఆవిష్కరించినట్లు బికెఆర్ తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ జైపాల్‌రెడ్డి సేవలను కొనియాడినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కలకొండ మాజీ సర్పంచ్, మాడ్గుల మండల కాంగ్రెస్ కిసాన్‌సెల్ అధ్యక్షులు గౌర్రె రవీందర్‌రెడ్డి, నాగిల్ల మాజీ సర్పంచ్ బొజ్జ నరేందర్‌రెడ్డి, సుద్ధపల్లి మాజీ సర్పంచ్ గ్యార నర్సింహ్మ, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గౌర్రె ఓంప్రకాష్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేతలు సూధిని కొండల్‌రెడ్డి, నేనావత్ బాలునాయక్, ఎల్.ఎన్.రెడ్డి, పులి కృష్ణ, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర నాయకులు పెండెం రాజు తదితరులు పాల్గొన్నట్లు కిషన్‌రెడ్డి వివరించారు.




# వీధి దీపాలు ఏర్పాటు చేయండి

మున్సిపల్ కమీషనర్‌కు కాలనీవాసుల వినతి



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (జులై 28): షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని ఆరవవార్డులో గల సాయిబాబ కాలనీ ఫేజ్ 2, అరుణోదయ కాలనీలలో కనీస సౌకర్యాల లేమి ఉన్నదని వాటిని తీర్చాలని కోరుతూ కాలనీవాసులు స్థానిక మున్సిపల్ క మీషనర్ సునీతను కలిసి వినతిపత్రం సమర్పించారు. గతంలో కాలనీవాసులంతా కలసి సొంతంగా విద్యుత్ స్థంబాలు ఏర్పాటు చేసుకున్నామని కాని వాటికి వీది దీపాలు ఏర్పాటు చేయకపోవడంతో రాత్రి సమయాల్లో ఇబ్బందులు ఎదుర్కుంటున్నట్లు కమీషనర్‌కు తెలిపారు. వీది దీపాలు లేని కారణంగా దొంగతనాలు జరుగుతున్నాయని అదేవిదంగా చిన్న వర్షపు జల్లులు పడితే చాలు కాలనీలోని రోడ్లన్ని బురదమయం అవుతున్నాయని పేర్కొన్నారు. దీంతో పాటు సరైన డ్రైనేజి వ్యవస్థ లేకపోవడంతో రోడ్లపైనే మురుగునీరు ప్రవహిస్తుందని, తమ కాలనీలో కనీస సౌకర్యాలను కల్పించి తమను కష్టాల నుండి బయటవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు కటికె శ్రీనివాస్, శ్రీకాంత్, మల్లికార్జున్ రెడ్డి, పాండు, రాజేశ్ తదితరులు పాల్గోన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం

★దార్శనికత నుండి ప్రేరణ పొందిన ఈ పథకం.. నిజమైన సంక్షేమాన్నికి ప్రతీక



బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 28): గత 12 సంవత్సరాలలో ఎన్నడు లేని విధంగా రేషన్ కార్డులు పంపిణీలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వమని మాజీ మేయర్ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పారిజాతా రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతిష్టాత్మక నిర్ణయం ద్వారా పేద ప్రజలందరికీ నూతన రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం జరుగుతున్న నేపథ్యంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... గత 12 సంవత్సరాలలో ఎన్నడూ లేని విధంగా మొదటిసారిగా పెద్ద ఎత్తున రేషన్ కార్డుల పంపిణీని చేస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం అని అన్నారు. ఈ సందర్భంగా అమలు చేస్తున్న మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి, మంత్రి నల్లమద ఉత్తమ్ కుమార్ రెడ్డి కి ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు. కొత్తగా వచ్చిన కార్డులతో కలిపి రాష్ట్రంలో మొత్తం రేషన్ కార్డుదారుల సంఖ్య 95.56 లక్షలకు చేరుకుందని,3.09 కోట్లకు పైగా లబ్ధిదారులు ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ దార్శనికత నుండి ప్రేరణ పొందిన ఈ పథకం నిజమైన సంక్షేమాన్నికి ప్రతీక అని అన్నారు. గతంలో కేంద్రంలో ఉన్న యుపీఏ ప్రభుత్వం జాతీయ ఆహార భద్రతా చట్టాన్ని ఆమోదించి పేదప్రజలకు భరోసా ఇచ్చిందని అన్నారు. దీని ప్రపంచంలోనే మొట్టమొదటి సారిగా తెలంగాణ తన జనాభాలో 80 శాతం మందికి ఒక్కొక్కరికి 6 కిలోల సన్న బియ్యం పూర్తిగా ఉచితంగా అందించే రాష్ట్రంగా నిలిచిందని అన్నారు. సన్నబియ్యం పేదలకు ఎంతో సంతోషముగా, ఆత్మగౌరవంతో లబ్దిపొందున్నారని బి ఎం సి మాజీ మేయర్ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిగురింత పారిజాత రెడ్డి అన్నారు.

# నార్సింగి మున్సిపాలిటీలో శ్రావణమాసం వేడుకలు



గండిపేట్, మేజర్ న్యూస్ (జులై 28) నార్సింగి మున్సి పాలిటీ కార్యా లయం లో మహిళా ఉద్యోగి నిలు, మహిళా సం ఘాల సభ్యులు శ్రావ ణమాసం మొదటి సోమవారం సంద ర్భంగా పసుపు బొట్టు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళ ఉద్యోగినిలు , ఆర్ పి లు,మహిళా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు యూరియా సకాలంలో అందుతోంది

– కేశంపేట మాజీ సర్పంచ్ యెన్నం శ్రీధర్‌రెడ్డి



కేశంపేట, మేజర్‌న్యూస్ (జులై 28): వర్షాకాలంలో రైతులకు కావాల్సినంత యూరియాను ప్రభుత్వం సకాలంలో అందజేస్తుందని కేశంపేట మాజీ సర్పంచ్ యెన్నం శ్రీధర్‌రెడ్డి అన్నారు. కేశంపేటలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో రైతులకు యూరియా పంపిణీ కేంద్రాన్ని కాంగ్రెస్ నాయకులు సోమవారం పరిశీలించారు. కొందరు ప్రతిపక్ష పార్టీల నాయకులు రాష్ట్ర ప్రభుత్వంపై బురద చల్లేందుకు యూరియా రైతులకు దొరకడం లేదని అబద్దాలు ప్రచారం చేస్తున్నారని, రైతులు తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దని శ్రీధర్‌రెడ్డి సూచించారు. మండలంలోని పీఏసీఎస్ ఆధ్వర్యంలో కేశంపేట, కొత్తపేట, తొమ్మిదిరేకుల గ్రామాల్లో రైతులకు కావాల్సినంత యూరియాను ప్రభుత్వం అందజేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి తాండ్ర విశాలశ్రావణ్‌రెడ్డి, మహిళ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు అనసూయమ్మ, నాయకులు సురేష్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, తైద పర్వతాలు, మల్లేష్, సురేష్, హరీష్‌రెడ్డి, ఆనంద్‌రెడ్డి, నాగేష్, మంచె వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# నాయీబ్రాహ్మణులకే సెలూన్‌ల ఏర్పాటుకు వృత్తి లైసెన్స్‌లివ్వాలి

అడిషనల్ కలెక్టర్‌కు నందిగామ మండల నాయీబ్రాహ్మణసంఘం నాయకుల వినతి



నందిగామ, మేజర్‌న్యూస్ (జూలై 28): కులవృత్తిపై ఆధారపడ్డ నాయీ బ్రాహ్మణుల కుటుం బాలను ఆందోళనకు గురి చేసేలా నాయీ బ్రాహ్మ ణేతరులకు సెలూన్ ల ఏర్పాటుకు అను మతిం చకుండ ప్రభుత్వం వెలువరించిన జీఓను రద్దుచేయాలని కోరుతూ సోమవారం నందిగామ మండల నాయీబ్రాహ్మణసంఘం ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసినట్లు సంఘం అధ్యక్షులు రాంచంద్రయ్య తెలిపారు. ఈ మేరకు కలెక్టర్ అందుబాటులో లేకపోవడంతో తమ వినతిపత్రాన్ని అడిషనల్ కలెక్టర్‌కు ఇచ్చి నాయీబ్రాహ్మణులకే సెలూన్‌లు ఏర్పాటుచేసే వృత్తి లైసెన్స్‌లు జారీచేయాలని కోరినట్లు ఆయన వివరించారు. అడిషనల్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసినవారిలో నందిగామ నాయీబ్రాహ్మణ సంఘం ఉపాధ్యక్షులు వెంకటేష్, ప్రధాన కార్యదర్శి మల్లేష్, కార్యవర్గసభ్యులు రాజు, లక్ష్మయ్య, రవి, అశోక్, శ్రీకాంత్ తదితరులు ఉన్నట్లు ఆ సంఘం అధ్యక్షులు రాంచంద్రయ్య తెలిపారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి సుదర్శన్ రెడ్డి



మహేశ్వరం,మేజర్‌న్యూస్(జూలై28): దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడి ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని రంగారెడ్డి జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్‌రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని నాగిరెడ్డి పల్లి గ్రామంలో బీజేపీ మండల అధ్యక్షుడు టి యాధిష్ ఆధ్వర్యంలో బూత్ కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని అన్నారు. ఈ నెల 30 తేది నుండి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దళితమోర్చ అధికార ప్రతినిధి కొండూరి మనోహర్ జిల్లా కౌన్సిల్ మెంబర్ ఎస్ మాధవాచారి శక్తికేంద్రం ప్రభరి కాసాని వెంకటేష్ గౌడ్ సహా ఇంచార్జి రఘుపతి గౌడ్,బూత్ అధ్యక్షుడు కడాల పర్వతాలు , నాగిరెడ్డిపల్లి ఉపసర్పంచ్ సురేందర్ రెడ్డి, కృష నాయక్, చెన్నారెడ్డి ,మాణిక్యం పాల్గొన్నారు.

# విద్యార్థుల మరణాలకు ప్రభుత్వానిదే బాధ్యత

ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి వడ్ల శ్రీకాంత్



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (జులై 28) : వరుస ఫుడ్ పాయిజన్‌లు జరుగుతున్న క్రమంలో ప్రభుత్వ పాఠశాలల్లో, గురుకులాల్లో నాణ్యమైన బోజనాన్ని అందిం చాలని, ఫుడ్ పాయిజన్ల కారణంగా మరణిస్తున్న విద్యార్థు లందరి బాధ్యత ప్రభుత్వానిదేనని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి వడ్ల శ్రీకాంత్ అన్నారు. సోమవారం పట్టణంలోని కుంటబడి హైస్కూల్‌లో ఎస్ఎఫ్ఐ నాయకులతో కలసి మదాహ్న బోజనాన్ని వారు పరిశీలించారు. ఈ సందర్బంగా పాఠశాలలో విద్యార్థులతో కలిసి బోజనం చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ తెలంగాణలోని గురుకులాల్లో వరుసగా ఫుడ్ పాయిజన్‌లు అవుతున్న క్రమంలో ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. నిర్మల్‌లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో 10 మంది విద్యార్థినులు కలుషిత ఆహారం కారణంగా అస్వస్థతకు గురయ్యారన్నారు. అదేవిదంగా నాగర్‌కర్నూల్‌లో కూడా విద్యార్థులు కలుషిత ఆహారం కారణంగా అనారోగ్యాలకు గురవుతున్నా ప్రభుత్వం మాత్రం స్పందించడం లేదన్నారు. విద్యాశాఖకు ప్రత్యేకంగా మంత్రిని కేటాయించి గురుకులాలు, పాఠశాలలను ఎప్పటికి అప్పుడు పర్యవేక్షిస్తే ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కావన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ ఉపాధ్యక్షులు ఆదిల్, నాయకులు ఖయ్యూం, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



# జీవితాన్ని చీకట్లో మగ్గించవద్దు

**● మత్తు పదార్థాలకు బానిస కావద్దంటు కీసర సెరినిటీ విద్యార్థుల అవగాహన ర్యాలీ**



**కీసర,మేజర్ న్యూస్,(జూలై 28):** మత్తు పదార్థాలకు బానిసలు మారి జీవితాన్ని చీకటి గదిలో ముగించవద్దని, యువత లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగాలని కీసర సెరినిటీ పాఠశాల కరస్పాండెంట్ డా.ఫాదర్ వరప్రసాద్ పేర్కొన్నారు. యువకులు, మహిళలు, పిల్లలు, వికలాంగులు, వయోవృద్ధుల ఎవ్వరు మత్తు పదార్థాలకు బానిసలు కావద్దంటు పిలుపునిచ్చారు. సోమవారం కీసర సెరినిటీ పాఠశాల యాజమాన్యం విద్యార్థులతో ఫ్లె కార్డులు ప్రదర్శిస్తూ మత్తు పదార్థాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ మధుసూదన్ మాట్లాడుతూ చిన్న వయస్సులో కొంతమంది యువకులు, విద్యార్థులు మత్తు పదార్థాల బారిన పడుతుండటం బాధాకరమన్నారు. కష్టపడి చదివి, ఎంతోమందితో పోటీపడి ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారని, మంచి భవిష్యత్తు ఉన్న అలాంటి విద్యార్థులు ఈ మధ్యకాలంలో మత్తుపదార్థాల బారిన పడటం శోచనీయమని అన్నారు. జీవితంలో ఎన్నో సమస్యలు, ఒడిదుడుకులు వస్తాయని, ప్రతి న వం న్య క ం పరిష్కార మార్గం కూడా ఉంటుందని గుర్తు చేశారు. డ్రగ్స్ బారిన పడటం వారి జీవితాన్ని మాత్రమే కాకుండా మొత్తం కుటుంబాన్ని నాశనం చేస్తుందని హెచ్చరించారు. ఒకసారి మత్తు బారినపడినవారు బయటపడడం తేలికైన విషయం కాదని, జీవితాన్ని నాశనం చేసే వరకు వదలదని అన్నారు. చెడు వ్యసనాలను, చెడు మార్గాలు చూపే స్నేహితులను తక్షణమే పదిలేయాలని సూచించారు. మంచి స్నేహితులతో, కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ సంతోషాన్ని పొందాలని సూచించారు. ధ్యానం, యోగా వంటివి అలవర్చు కోవాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ఫాదర్ కుమార్, పిఈటి వెంకటేష్, ఉపాధ్యాయ బృందం పలువురు పాల్గొన్నారు.




# అభివృద్ధే లక్ష్యంగా 100 రోజుల కార్యాచరణ

**● అంజనాద్రి కాలనీలో స్పెషల్ ఆఫీసర్ పుష్పలత ఆధ్వర్యంలో... విస్తృత కార్యక్రమాలు**



**కీసర, జూలై 28 (మేజర్ న్యూస్):** వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని 13వ వార్డు అంజనాద్రి కాలనీలో సోమవారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. స్పెషల్ ఆఫీసర్ ఆర్. పుష్పలత ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యాచరణలో ఆరోగ్యం, పారిశుద్ధ్యం, పర్యావరణ పరిరక్షణ, పరిపాలనా రంగాల్లో చొరవ చూపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "ప్రతి ఇంటికి ఆరోగ్యకరమైన వాతావరణం అందించడమే మున్సిపాలిటీ ప్రధాన లక్ష్యంగా పెట్టుకుంది. వంద రోజుల కార్యాచరణలో ప్రతి రోజు ప్రయోజనవంతమైన కార్యక్రమాల ద్వారా ప్రజలకు ప్రత్యక్ష లాభం చేకూరేలా చూస్తున్నాం," అని తెలిపారు.కార్యక్రమాల్లో భాగంగా డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధుల నివారణకు అవగాహన కల్పించడమే కాక, ఓపెన్ మరియు భూగర్భ కాలువలను శుభ్రపరిచి బ్లీచింగ్ చేశారు. ఇంటింటికీ తడి, పొడి వ్యర్థాల వేరు చేసే ప్రక్రియపై సిబ్బంది ప్రజలకు వివరించారు. గృహస్థాయిలో కంపోస్టింగ్ పద్ధతుల ను ప్రోత్సహించారు.

వనమహోత్సవంలో భాగంగా కాలనీలో 2,150 మొక్కలను ఇంటింటికి పంపిణీ చేశారు. కాలనీలోని పిచ్చిమొక్కలు, పొదలను తొలగించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగంపై అవగాహన ర్యాలీలు, మైక్ ప్రచారాలు నిర్వహించారు. వాణిజ్య లైసెన్సుల పరిశీలన, భువన్ యాప్ ద్వారా ఆస్తుల సర్వే నిర్వహణ కూడా పూర్తి చేశారు.

ఈ కార్యాచరణలో,మున్సిపల్ కమిషనర్ ఎన్. వెంకట్ రెడ్డి, డీఈఈ బాల మురళి, మున్సిపల్ మేనేజర్ ఎ. వెంకటేశం, సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రభు, వార్డు ఆఫీసర్లు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ కాంట్రాక్టు సిబ్బంది పాల్గొన్నారు.

# పిఆర్టీయూతోనే ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం




**● వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్నాథ్ ● సిపిఎస్ అంతానికి సెప్టెంబర్ 1న ఇందిరాపార్క్ వద్ద మహాధర్నా**

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూలై 28) పిఆర్టీయూ తోనే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం అవుతాయని వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్నాథ్ అన్నారు. సోమవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల, బాలుర పాఠశాలల్లో,మండల పరిధిలోని ముజాహిద్ పూర్ ఆదర్శ పాఠశాల,జిల్లా పరిషత్ పాఠశాలల్లో పిఆర్టీయూ 2025 సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులతో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్నాథ్ మాట్లాడుతూ... ఉద్యోగులకు ఎంతో మహమ్మరిగా వున్న సిపిఎస్ అంతం కావడానికి ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి సెప్టెంబర్ 1వ తేదీన ఇందిరా పార్క్ దగ్గర మహా ధర్నాకు పిలుపునివ్వడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం తన మ్యానిఫెస్టోలో పెట్టిన సిపిఎస్ వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లులు, పెండింగ్ డిఎలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఉమ్మడి సర్వీస్ రూల్స్ సాధించి ఉన్నత స్థాయి ప్రమోషన్స్ వచ్చే విధంగా పిఆర్టీయూ కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి హబీబ్ అహ్మద్, మండల అధ్యక్షుడు రాఘవేందర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి బస్వ రాజ్, గౌరవ అధ్యక్షుడు నర్సింహులు,బాలిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జైపాల్ రెడ్డి,రాష్ట్ర బాధ్యులు పెంటయ్య, వీరేశం, శ్రీశైలం, వెంకటయ్య, సతీష్, జిల్లా, మండల బాధ్యులు సుదీర్, ఆనంద్,తిరుపతి రెడ్డి, దేవ్లా, శేఖర్, పాండు, సంతోష్, శ్యామ్ సుందర్, శివ శంకర్, మాజీ మండల అధ్యక్షులు వెంకటయ్య, శీనయ్య, ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా లింగం యాదవ్ జన్మదిన వేడుకలు



**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(జూలై, 28):** చౌదరిగూడ బిఆర్ఎస్ అధ్యక్షుడు చింతపంటి లింగం యాదవ్ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఆయన నివాసం వద్ద జరిగిన వేడుకల్లో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, బంధుమిత్రులు పాల్గొని పూలమాల శా లువాతో సన్మానించి కేక్‌కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేసిన కాంగ్రెస్ నాయకులు వెంకట్ రాములు...



**సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకట్ రాములు.**

**పరిగి. మేజర్ న్యూస్(జూలై 28)** పరిగి మండలం గడిసింగాపూర్ గ్రామానికి చేందిన మాసాని వెంకటయ్య కొన్ని రోజుల క్రితం కూలీ పనికి వెళ్ళి తిరుగు ప్రయాణంలో జరిగిన ప్రమాదంలో గాయాలపాలయ్యాడు. వైద్య ఖర్చుల కోసం ముఖ్య మంత్రి సహాయ నీదికి దరఖాస్తు చేసుకోగా ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్ మోహన్ రెడ్డి కృషితో బాధితుని కుటుంబానికి సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకట్ రాములు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిదని పేద వర్గాలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకట్ రాములు, బి. మాణిక్యం, బి.శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి మొగులయ్య, ఉపాధి హామీ ఉద్యోగి రాఘవేంద్ర రావు తదితరులు పాల్గొన్నారు.

# హుసేన్‌పూర్‌లో కేంద్ర బృందం పర్యటన



**కొడంగల్, మేజర్ న్యూస్ (జూలై28):** కొడంగల్ మండలంలోని హుసేన్‌పూర్‌లో నేషనల్ లెవల్ మానిటరింగ్ టీం ప్రతినిధులు జోసెఫ్, వినోద్ సోమవారం పర్యటించారు. గ్రామంలో అభివృద్ధి పనులపై గ్రామస్థులతో అడిగి తెలుసుకున్నారు. గ్రామ పంచాయతీ భవనం, సీసీ రోడ్లు, నర్సరీ, క్రీడా ప్రాంగణం, పశువుల షెడ్డు తదితర వాటిని పరిశీలించారు. ఉపాధి హామీ పనుల గురించి కూలీలతో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏపీడీ సరళ, ఎంపీడీవో ఉషశ్రీ, ఎంపీవో జైపాల్‌రెడ్డి, పీఆర్ ఏఈ రవి కిరణ్‌రెడ్డి, ఏపీవో రాములు, పీఆర్, డీఆర్‌డీఏ అధికారులు, ఈసీ సైదులు, ఏపీయం వెంకన్న, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ సతీశ్, ఉపాధిహామీ టెక్నికల్ అసిస్టెంట్ వెంకట్‌రెడ్డి, రాజు, పంచాయతీ కార్యదర్శి కె.కొండన్న తదితరులు పాల్గొన్నారు.

# కాలనీ రోడ్డు ఆక్రమణపై విచారణ చేపట్టాలి

**హైడ్రా అధికారులకు వినతిపత్రం సమర్పించిన రెడ్డి అసోసియేషన్**

**షామిర్ పేట,మేజర్ న్యూస్ (జూలై 28):** శామీర్‌పేట మండలంలోని తూంకుంట మున్సిపాలిటీ పరిధిలో సర్వే నంబర్లు 286, 332లలో ఉన్న వెంచర్‌లో రోడ్డుగా చూపిన స్థలాన్ని గూడురి సత్తిరెడ్డి అనే వ్యక్తి అక్రమంగా ఆక్రమించాడని, ఆ స్థలంలో పెన్సింగ్ వేసి బోరు వేసి చెట్లు పెంచుకుంటూ ఉన్నాడని రెడ్డి కాలనీ అసోసియేషన్ నాయకులు ఆరోపించారు.ఈ మేరకు వారు సోమవారం హైడ్రా అధికారులను కలిసి అధికారికంగా వినతిపత్రం సమర్పించారు. రోడ్డును ఆక్రమించడంతో కాలనీవాసులు తీవ్ర అసౌకర్యాలను ఎదుర్కొంటున్నారని, రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోందని తెలిపారు. విషయంపై హైడ్రా యాజమాన్యం తక్షణమే స్పందించి స్థల పరిస్థితిని పరిశీలించి విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా రెడ్డి అసోసియేషన్ ప్రతినిధులుగా గుడిపాటి రత్నాకర్, ఇతర సభ్యులు హాజరయ్యారు.

# డిప్యూటీ సీఎం హోదాలో తొలిసారి స్నేహితుడి ఇంటికి రాక



- జుంటుపల్లి రామస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు
- నేడు తాండూరుకు డిప్యూటీ సీఎం,స్పీకర్,మంత్రి,తదితరుల రాక
- డిప్యూటీ సీఎం పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు
- దేవాదాయ శాఖ ఏర్పాట్లకు శ్రీకారం చుట్టిన అధికారులు ఎమెల్యే మనోహర్ రెడ్డి

**తాండూరు మేజర్ న్యూస్ (జూలై 28):**
వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన జుంటుపల్లి శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో మంగళవారం నాడు పలువురు రాష్ట్ర ప్రముఖులు రానున్నారు.

జుంటుపల్లి గ్రామనికి చెందిన దేవాలయం చేర్మెన్ శ్యాంసుందర్ రావు,డాక్టర్ రవీందర్ రావు,రాఘవేంద్రర్ రావు స్నేహితులు కావడంతో దేవాలయం రూపురేఖలు మారే అవకాశాలు ఉన్నాయని అన్నారు,రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్,రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు,ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి,తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తదితరులు రానున్నారు.



చిన్ననాటి ఇంటర్,డిగ్రీ స్నేహితులు జుంటుపల్లి డాక్టర్ రవీందర్ రావు, శ్యాంసుందర్ రావు, రాఘవేందర్ రావు

# ఏరియా ఆసుపత్రి మరమ్మతు పనులను పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్, మేజర్ న్యూస్ (జులై 28)ః
ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మరమ్మతుపనులను త్వరితగతిన పూర్తి చేయాలనిజిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ వైద్య అధికారులకు సూచించారు. సోమవారం సాయంత్రం పట్టణ కేంద్రంలోని పాత ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో ఉన్న వార్డ్సను,వాష్ రూమ్ లు అన్నింటిని పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... ఆసుపత్రి అవసరమైన విభాగాలను అన్నింటిని ఏర్పాటు చేసుకొని ప్రజలకు వైద్య సేవలను అందించే విధంగా ఆసుపత్రిని తీర్చిదిద్దుకునేలా చర్యలు తీసుకోవాలని అధికారుల కు సూచించారు. ఆసుపత్రి బిల్డింగ్ కు వేస్తున్న పెయింటింగ్ ను పూర్తి చేసి ఆసుపత్రిలో మైనర్ మరమ్మత్తు పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకు రావాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పిఆర్ఇఇ ఉమేష్, ఆసుపత్రి సూపరింటెండెంట్ రాజ్యలక్ష్మి తదితరులు ఉన్నారు.



# సంపూర్ణ మద్యపాన నిషేదానికి చర్యలు తీసుకోవాలి

### జాయింట్ కలెక్టర్ ప్రతిమా సింగ్‌కు ప్రజావాణిలో ఫిర్యాదు

**కందుకూరు, మేజర్‌న్యూస్ (జూలై 28):** సంపూర్ణ మద్యపాన నిషేదంకై చర్యలు తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రతిమాసింగ్‌కు వినతిపత్రం అందించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో కోరుపోలు రాణ ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేస్తూ... మండలంలోని లేమూరు గ్రామంలో సంపూర్ణ మద్యనిషేదానికి యువతియువకులు అవగాహన కల్పించడం జరిగిందని,అయిన బెల్ట్ షాపుల విచ్చలవిడిగా అమ్ముతున్నారని వాటి పైచర్యలు తీసుకునే విధంగా చర్యలు తీసుకునే విధంగా కృషి చేయాలని ప్రతిమాసింగ్‌కు విన్నవించారు. అంతకు ముందు కలెక్టర్, అబ్కారి శాఖ సూపరిండెంట్‌కు బెల్ట్ షాపులు అమ్మకుండా చర్యలు తీసుకోవాలని కోరినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో కోరుపోలు రాణప్రతాప్‌రెడ్డి, మంచాల భాస్కర్, గుల్వి మహిపాల్, డప్పు మహేందర్, గంగెరి నర్సింహ, గణేష్, పులి వెంకటేష్, డప్పు కరుణాకర్, మంచాల సంజీవ తదితతరులు పాల్గొన్నారు.



# ప్రజావాణికి 119 ఫిర్యాదులు

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జులై 28)ః ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అన్నారు. ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికివచ్చిన ఫిర్యాదులకు ప్రాధాన్యత నిస్తూ ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 119 ఫిర్యాదులు వచ్చాయని ఆయన తెలిపారు.. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను విన్నవిస్తూ భూ సమస్యలు, భూ సర్వే , పెన్షన్ లకు సంబందించి ఫిర్యాదులు సమర్పించారు. ప్రజా ఫిర్యాదులను సంబంధిత అధికారులు పెండింగ్ లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఫిర్యాదు దారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో ఆర్ డి ఓ వాసు చంద్ర,డి ఆర్ డి ఓ శ్రీనివాస్,వివిధ శాఖల జిల్లా అధికారులు, సెక్షన్ సూపరింటెండెంట్స్ తదితరులు పాల్గొన్నారు.



ఫిర్యాదులను స్వీకరిస్తున్న అధికారులు.

## శుభ ప్రద్ పటేల్‌ని అభినందించిన కేటీఆర్...



వికారాబాద్, మేజర్ న్యూస్ (జూలై 28):
తెలంగాణ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీమంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) గారిని మర్యాదపూర్వకంగా కలిసిన బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద పటేల్ గారు.. నిన్న జన్మదిన జరుపుకున్న శుభ ప్రద్‌ని అభినందించి శాలువా తో సత్కరించారు ,ఆయన తో పటు కేటీఆర్‌ని కలిసిన వికారాబాద్ బీఆర్ఎస్ నాయకులు కిషోర్, నయీమ్, సిద్దిక్వి, రాము,అబిద్ తదితరులు ఉన్నారు.

### భయభ్రాంతులకు గురి చేస్తున్న

# చిరుత సంచారం

- కొన్ని రోజులుగా ఎన్ని ప్రయత్నాలు చేసిన అటవీ శాఖ అధికారులకు చిక్కని చిరుతపులి




**గండిపేట్, మేజర్ న్యూస్ (జులై 28)** గండిపేట్ మండల పరిధిలోని మంచిరేవుల గ్రేహౌండ్స్ అటవి ప్రాంతంలో బయటపడిన చిరుతపులి. రోజులు గడుస్తున్న ఇప్పటివరకు అటవీ శాఖ అధికారులకు చిక్కకుండా తప్పించుకు తిరుగుతుంది. చిరుత సంచరించే ప్రాంతాల్లో సిసి కెమెరాలతో పాటు బోనులను ఏర్పాటు చేసిన ఫలితం లేకుండా పోయింది. తాజాగా మంచిరేవుల నుండి నార్సింగి ప్రధాన రహదారిని దాటుతూ రాందేవ్ గూడా ప్రాంతంలోకి వెళ్తున్నట్టు సీసీ ఫుటేజ్ వైరల్ అయ్యాయి. చిరుత సంచారంతో ఆందోళన చెందుతున్న స్థానికులు. రాత్రి సమయాల్లో ఒంటరిగా బయటికి వెళ్లాలంటే భయపడుతున్నామన్నారు. త్వరగా చిరుతను బంధించాలని అటవిశాఖ అధికారులను కోరారు.

## పేర్లు మార్చరూ..




బిసి హస్టల్‌లో గోడపై మారని గవర్నర్, సీఎం పేర్లు

మండల కేంద్రంలోని బిసి బాలికల వసతి గృహంలో గోడలపై ఆనాటి గవర్నర్ ఈఎస్ఎల్ఎన్ నరసింహన్, మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు, అప్పటి జిల్లా కలెక్టర్ ఎమ్. రఘునందన్ రావుల పేర్లు ఇంకా గోడలపై దర్శనమిస్తున్నాయి. గోడలపై పేర్లు మార్చకపోవడంతో విద్యార్థులు ఇప్పటికీ వారే ఉన్నారని అనుకునే ప్రమాదం ఉంది. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి గోడపై ప్రస్తుతం ఉన్న వారి పేర్లు రాయిస్తే బాగుంటుందని పలువురి అభిప్రాయం.

# వైద్యులు అప్రమత్తంగా ఉండాలి

- సీజనల్ వ్యాధుల నివారణకు చర్యలు తీసుకోవాలి
- సెర్ప్ సీఈఓ దివ్యా దేవరాజన్



మల్కాజిగిరి ఏరియా ఆసుపత్రిలో వసతులపై సమీక్ష చేస్తున్న.. సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (జూలై 28):** సీజనల్ వ్యాధుల విజృంభణ నేపథ్యంలో వైద్యులు అప్రమత్తంగా ఉండాలని, ఆసుపత్రుల్లో 24 గంటల పాటు ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సెర్ప్ సీఈఓ దివ్యా దేవరాజన్ సూచించారు. సోమవారం ఆమె మల్కాజిగిరి ఏరియా ఆసుపత్రిని జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, డిఎంహెచ్ఓ డాక్టర్ సీ.ఉమా గౌరీతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా సీఈఓ దివ్యా దేవరాజన్ మాట్లాడుతూ,...

- సాధ్యమైనంతవరకు నార్మల్ డెలివరీలను ప్రోత్సహించాలి
- ఓపీ సేవలను విస్తరించాలి, ప్రజలకు మరింత చేరువ కావాలి
- టీబీ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా స్క్రీనింగ్, ఎక్స్‌రే సేవలు అందించాలి
- ఈడీడీ కేసులపై క్రమం తప్పకుండా ఫాలోఅప్ చేయాలి
- ఫీవర్ క్యాంపులు పెంచి, ప్రతి శిబిరాన్ని సమర్థవంతంగా నిర్వహించాలి
- డెంగ్యూ కేసుల నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలి- చిన్నపిల్లల్లో వ్యాధుల ప్రబలింపు నివారించేందుకు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి

ఆసుపత్రిలోని జెరియాట్రిక్ వార్డు (వృద్ధుల చికిత్స విభాగం), జిల్లా కేన్సర్ సెంటర్, పిడియాట్రిక్ వార్డు (శిశు వైద్య విభాగం), ఔట్ పేషెంట్ విభాగం తదితర కేంద్రాలను ఆమె పరిశీలించారు. దివ్యాంగులకు అందుతున్న వైద్య సేవలను సమీక్షించి, వారికి ఉన్న సదుపాయాలపై వివరాలు తెలుసుకున్నారు.అలాగే ఆపరేషన్ థియేటర్లు, ప్రసవాల వివరాలు, శస్త్రచికిత్సల సంఖ్య, ఫార్మసీలో మందుల నిల్వలు, ఈ-ఔషధి పోర్టల్ పనితీరు వంటి అంశాలను పరిశీలించారు. అభా కార్డుల పంపిణీ, ల్యాబ్‌లో తీసుకున్న శాంపిళ్లు, క్షయ వ్యాధి చికిత్సకు అందుబాటులో ఉన్న సదుపాయాలపై సమీక్ష నిర్వహించారు.ఈ తనిఖీ కార్యక్రమంలో సంబంధిత మెడికల్ అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు క్షేత్ర పర్యటనలతో విజ్ఞానం పెంపొందుతుంది...

**పీర్జాదిగూడ నగర కమిషనర్ త్రిలేశ్వర్ రావు**





**మేడిపల్లి మేజర్ న్యూస్ జూలై 28:** పాఠశాల విద్యార్థులకు స్వచ్ఛతపై అవగాహన తప్పనిసరిగా కలిగియుండాలని, క్షేత్ర పర్యటనలతో విజ్ఞానం పెరుగుతుందని నగరపాలక సంస్థ కమిషనర్ టిఎస్విఎన్ త్రిలేశ్వర్ రావు అన్నారు. 100రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా పర్వతాపూర్ శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు సమీకృత వ్యర్థాల పార్క్ సందర్శించి అక్కడ జరుగుతున్న విధానాలను పరిశీలించారు. తడిచెత్తతో బ్రికెట్స్ తయారీ, కంపోస్ట్ తయారీని మరియు పొడి చెత్తతో పునఃచక్రీయం (రీసైకిల్) చేస్తున్న ప్రక్రియను పరిశీలించారు. సోమవారం 57వ రోజు కార్యక్రమంలో భాగంగా రోడ్డుకిరువైపుల పొదలను శుభ్రపర్చుట, వెస్ట్ ఆడిట్, వ్యాపార లైసెన్స్ లు చేయుట, ప్రభావితం చేయువారి సందేశం,శిథిలావస్థలో వున్న ఇళ్లను కూల్చివేయడం, నాలాలపై మెష్ ఏర్పాటు చేయుట, ఇంటింటికి చెత్త సేకరణ, సూచికబోర్డుల ఏర్పాటు, అవగాహన కలిగించుట వంటి కార్యక్రమాలు విజయవంతంగా ముగిసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ శోభాశంకర్, డిప్యూటీ ఇ.ఇ జి.సాయినాథ్ గౌడ్, ఎఇ వినిల్ కుమార్, మేనేజర్లు క్రాంతికుమార్, కిశోర్, ఎస్ ప్రవీణ్ కుమార్, ఇన్విరాన్మెంటల్ ఇంజనీర్ జి. బాలమురళికృష్ణ, సూపర్ వైజర్ ఇ. రాజేష్, శ్రీచైతన్య పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి : ఎస్ఐ రమేష్ కుమార్



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ రమేష్ కుమార్

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూలై 28):** సైబర్ నేరాల పట్ల విద్యార్థుల ప్రమాదంగా ఉండాలని పాఠశాలలో కానీ, బయట ఎక్కడైన ఆకతాయిలు బాలికలను భయాందోళనలకు గురిచేసినా, వేధించినా, ఇబ్బందికరంగా మాట్లాడిన వెంటనే టోల్‌ఫ్రీ నంబర్ 100, 181 కు సమాచారం ఇవ్వాలని కుల్కచర్ల ఎస్ఐ రమేష్ కుమార్ తెలిపారు. సోమవారం కుల్కచర్ల మండల పరిధిలోని ముజాహిద్ పూర్ గ్రామంలోని ఆదర్శ పాఠశాల,కళాశాల ఆవరణలో జిల్లా ఎస్పీ కె.నారాయ ణ రెడ్డి, పరిగి డిఎస్పీ శ్రీనివాస్ ఆదేశాల మేరకు వికా రాబాద్ కళా బృందం అశోక్ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ జ్యోతి హెప్సిభా అధ్యక్షతన విద్యార్థులకు షీ టీం పనితీరు,ఆన్ లైన్ మోసాలు,1930 ,సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ఐ రమేష్ కుమార్ మాట్లాడుతూ... బాలికలను, మహిళలను వేధింపుల కు గురిచేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటా మ న్నారు. విద్యార్థులు చిన్న విషయాలకు ఆవేదనకు గురికాకూడదని మంచి ఆలోచనతో చదువుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లల ప్రవర్తనపై కూడా దృష్టి సారించాలని, క్రమశిక్షణతో ఉండేలా శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.అదే విధంగా యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని,మత్తు పదార్థాలు,మద్యం ప్రభావం తదితర అంశాలపై అవగాహన కల్పించారు.షీ టీం సభ్యులు,వికారాబాద్ కళా బృందం,ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి..



కేజీబీవీలో వంట సామాగ్రిని పరిశీలిస్తున్న అధికారులు

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూలై 28)**

విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని ఎంపీడీవో రామకృష్ణ నాయక్, మండల విద్యాశాఖ అధికారి హబీబ్ అహ్మద్, మండల వైద్యాధికారి కిరణ్ కుమార్ గౌడ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యార్థులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తూ వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాల న్నారు. అదేవిధంగా విద్యార్థులకు సీజనల్ వ్యాధుల పట్ల సూచనలు చేయాలన్నారు. అనంతరం విద్యార్థులకు ఆరోగ్య పరిక్షలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. భోజనం పట్ల సంతృప్తి చెందారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రత్యేక అధికారిని దేవికిషన్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు పాటించాలి..

**డిసిసి ప్రధాన కార్యదర్శి అజీమ్ పటేల్**



**పూడూర్ ,మేజర్ న్యూస్ (జూలై 28):** సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలంతా అవగాహన కలిగి ఉండాలని డిసిసి ప్రధాన కార్యదర్శి అజీమ్ పటేల్ పేర్కొ న్నారు. సోమవారం మండల పరిధిలోని మన్నెగూడ గ్రామంలోని మురుగు కాలువలను తన సొంత నిధులతో జెసిబి సహాయంతో మురుగు కాలువల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారీగా వర్షాలు కురుస్తున్నందున సీజనల్ వ్యాధులు ప్రబల కుండా ప్రజలు ఇంటి చుట్టుపక్కల ఆరుబయట పరిశుభ్రంగా ఉంచుకోవా లని తెలిపారు. వర్షాలకు నీరు నిల్వ ఉంటే దోమలు ఉత్పత్తి చెంది డెంగ్యూ మలేరియా లాంటి వ్యాధులు వ్యాప్తి చెందుతాయని అన్నారు. వర్షాకాలం సీజన్లో వ్యాధుల వ్యాప్తి చెందకుండా ప్రజలు తగు జాగ్రత్తలు పాటిస్తూ దగ్గరలోని వైద్యాధికారులను సంప్రదించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కారోబార్ ఖాజా పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కల కాంగ్రెస్‌తోనే సాకారం



**కొడంగల్, మేజర్‌న్యూస్ (జూలై 28):**

పేదల సొంతింటి కల కాంగ్రెస్‌తోనే సాకారం అవుతుందని కాంగ్రెస్ నాయకులు అన్నారు. సోమవారం కొడంగల్ మండలంలోని ఉడిమేశ్వరం గ్రామంలో పంచాయతీ కార్యదర్శి రమేశ్‌కుమార్‌తో కలిసి ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలకు భూమి పూజలో పాల్గొన్నారు. అర్హులైన వారందరికీ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను మంజూర్ చేస్తుందని, ఎవరూ ఆందోళన చెందరాదన్నారు. ఇంటి నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు కుమ్మరి శ్రీనివాస్, నరేందర్, ఫీల్డ్ అసిస్టెంట్ జనార్ధన్, మహేశ్, పకీరప్ప, నర్సప్ప, నరహరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం కాంగ్రెస్ తోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం : ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి





ఆమనగల్లు మేజర్ న్యూస్ (జూలై 28) ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని కాంగ్రెస్ పాలనలోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తామని పేర్కొన్నారు.సోమవారం పట్టణ కేంద్రంలోని రైతు వేదికలో అర్హులకు రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని తెలిపారు. గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో ఏ ఒక్కరికి రేషన్ కార్డు, పక్కా ఇల్లు ఇవ్వలేదని ఆరోపించారు, ఇచ్చిన మాట ప్రకారం కొత్తగా రేషన్ కార్డులు అందజేస్తున్నామని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అండగా నిలిచి విజయం అందించాలని ఆయన కోరారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో హయాంలో ఒక్కరికి కూడా రేషన్ కార్డు మంజూరు చేయకపోవడం వల్ల ఎంతో మంది బడుగు, బలహీన వర్గాల ప్రజలు ఇబ్బందులకు గురయ్యారని వారికి ప్రభుత్వ పథకాలు వర్తించలేద ని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రేషన్ కార్డు ల పంపిణీ ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగుతుందని ఎవరు ఆందోళన చెందవద్దని అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేస్తామని హామీ ఇచ్చారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అభయహస్తం, మహాలక్ష్మి, ఇందిరమ్మ ఇండ్లు, గృహ జ్యోతి లాంటి అనేక పథకాలు అమలు చేయడం జరిగిందని ఎమ్మెల్యే గుర్తు చేశారు. కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధి కోసం కోట్లాది రూపాయలను మంజూరు చేసి సిసి రోడ్లు, బిటి రోడ్లు మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు. అన్ని వర్గాలకు చెందిన విద్యార్థులు విద్యను అభ్యసించేందు యంగ్ ఇండియన్ పాఠశాలను మంజూరు చేయించి తలకొండపల్లి మండలంలోని ఖానాపూర్ సమీపంలో 25 ఎకరాలలో రూ. రెండు వందల కోట్లతో నిర్మించడం కోసం ప్రభుత్వం టెండర్లు పిలవడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా ఆమనగల్లు పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం శరవేగంగా జరుగుతుందన్నారు. ఇంకా అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ఇందిరమ్మ ప్రజా పాలన కొనసాగుతుందని ఎమ్మెల్యే చెప్పారు. ఈ కార్యక్రమంలో బాలాజీ సింగ్, పీసీసీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీత నరసింహ, వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, నిట్ట నారాయణ, కేశవులు, శ్రీశైలం, ధనంజయ, రమణారెడ్డి, ఖాదర్, జగన్ ,మానయ ,విజయరాథోడ్, నాసర్, అలీం ,శ్రీను నాయక్, కుమార్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ శంకర్, డిప్యూటీ తహసిల్దార్ వినోద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# వంశరాజుల హక్కుల కోసం పోరాడాలి

## సంఘం రాష్ట్ర అధ్యక్షులు మురళీకృష్ణ





కందుకూరు,మేజర్ న్యూస్ ( జూలై 28): వంశరాజుల హక్కుల కోసం పోరాడాలని వంశరాజుల సంఘం అధ్యక్షులు మురళికృష్ణ పిలుపునిచ్చారు. కందుకూరు మండలం కొత్తగూడ గ్రామానికి చెందిన ఇజమల్ల మహేందర్ వంశరాజ్ రాష్ట్ర ఉపాధాక్షునిగా నియమితులు కాగా, రంగారెడ్డి జిల్లా ఉపా. ద్యాక్షునిగా బండారి అంజయ్య వంశరాజ్‌లు నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం రాష్ట్ర అధ్యక్షులు చేతుల మీదుగా నియామకపత్రం అందుకున్నారు. ఈసందర్భంగా మహేందర్ మాట్లాడుతూ...వేల మంది వంశరాజుల సమస్యలపై పోరాడి, సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. మా మీద నమ్మకంతో బాధ్యతులు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షునికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో వంశరాజు సంఘం నాయకులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి సమస్యలను పరిష్కరించాలి

మాదాపూర్,మేజర్ న్యూస్ : శేరి లింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి జగదీశ్వర్ గౌడ్ అన్నారు. సోమవారం శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ కార్యాల యంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక నియోజకవర్గ ప్రజలు తమ దృష్టికి తీసుకు వచ్చిన సమస్యలను జోనల్ కమిషనర్ హేమంత్ భోర?డే తో జగదీశ్వర్ గౌడ్ చర్చించారు.

# పలు కాలనీలలో పర్యటించిన మాజీ మేయర్ పారిజాతా రెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 28):31వ డివిజన్లో శాంతినగర్, లక్ష్మినగర్ కాలనీలలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి పర్యటించారు.మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 31వ డివిజన్ శాంతినగర్, లక్ష్మీనగర్ కాలనీలలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి సోమవారం పర్యటించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... కాలని సమస్యలను అడిగి తెలుసుకున్న మాజీ మేయర్ అధికారులకు సమస్యలను పరిష్కరించాలని సూచించారు. బడంగ్ పేట్ బాలాపూర్ రోడ్డు అధ్వానంగా మారడంతో అధికారులతో కలిసి పరిశీలించడం జరిగిందన్నారు. బీటీ రోడ్డు పూర్తిగా చెడి పోవడంతో వాహన దారులకు ఇబ్బందులు పడుతున్నారని, త్వరగా ఆ గుంతలు పూడ్చి రోడ్డు పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈఈ వెంకన్న, ఏఈఈ హరీష్, శానిటేషన్ ఇన్సిపెక్టర్ యాదగిరి, వార్డు ఆఫీసర్ శ్రీకాంత్, శ్రీనివాస్ గుప్తా, గిరి ముదిరాజ్, శివ కుమార్ కాలని వాసులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ ముత్యాలమ్మ బోనాల పండుగలో పోతురాజుల వీరంగం



బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 28): జిల్లెల్ గూడ 38 వ డివిజన్ దాసరి నారాయణరావు కాలనీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ బోనాల పండుగలో పోతురాజుల వీరంగం.మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 38వ డివిజన్ జిల్లెలగూడ దాసరి నారాయణ రావు కాలనీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ గుడి దగ్గర జరిగిన బోనాలు, పోతురాజు వీరంగం వేడుకలలో ముఖ్య అతిథులుగా ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అబ్బనమోని మహేశ్వరి గోపి యాదవ్,ఆలయం కమిటి సభ్యులు మహేష్ యాదవ్, మద్ది యాదగిరి యాదవ్ , బెల్లి మల్లేష్ యాదవ్, వర్ధం నాగేశ్ యాదవ్ , బచ్చనమోని సైదులు యాదవ్,వంగూరి యాదయ్య యాదవ్, తోలుసూరి నరసింహ యాదవ్, బాత్కా మురళి యాదవ్,వర్ధనీ నాని యాదవ్, బెల్లి శివ యాదవ్, మామిడి ప్రమోద్, కాలని పెద్దలు అందరు పాల్గొన్నారు.

# సీపీఐ 17వ జిల్లా మహాసభను విజయవంతం చేయాలి

## – సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.ప్రభులింగం



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 28) : సీపీఐ 17వ జిల్లా మహాసభను విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.ప్రభులింగం అన్నారు. సోమవారం సీపీఐ మండల కార్యదర్శి సత్తిరెడ్డి అధ్యక్షతన మండల కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఆగస్టు 2వ తేదిన మొయినాబాద్ మండల కేంద్రంలోని అంజనాదేవి గార్డెన్‌లో సీపీఐ జిల్లా 17వ మహాసభలు జరుగుతాయని తెలిపారు. ఈసభలకు ముఖ్యఅతిథులుగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జాతీయ కార్యవర్గ సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డిలు హాజరవుతున్నట్లు తెలిపారు. జిల్లాలోని సీపీఐ నాయకులు పెద్ద ఎత్తున్న హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈసమావేశంలో ఏఐకేఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సుభాన్‌రెడ్డి, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ, ఇన్సాబ్ జిల్లా అధ్యక్షులు ఎండీ మక్బుల్, నాయకులు శౌరీల్, వడ్ల మంజుల, మీనాక్షి, లలిత, పోచయ్య, ఒగ్గు సత్యనారాయణ, మల్లయ్య, పెంటయ్య తదితరులు ఉన్నారు.

# ప్రకృతిని సంరక్షించడం మనందరి బాధ్యత

## –సంస్కృతి ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపల్ శశిపాల్‌రెడ్డి




చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 28) :భవితరాల కోసం ప్రకృతిని సంరక్షించడం మనందరి బాధ్యత అని సంస్కృతి ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపల్ అత్తెల్లి శశిపాల్‌రెడ్డి అన్నారు. మున్సిపల్ పరిధిలోని పామెన వార్డు శివారులో ఉన్న సంస్కృతి ఇంటర్నేషనల్ స్కూల్‌లో ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....మన చుట్టు ఉన్న ప్రకృతిని వన్యా ప్రాణులను, అడవులను, నీటి వనరులను సంరక్షించుకోవాలని సూచించారు. సహజ వనరులు గాలి,నీరు, నేల, ఖనిజాలను పొదుపుగా ఉపయోగించుకోవాలన్నారు. ప్రకృతి సమతుల్యత దెబ్బతింటే మానవాళి మనుగడకు ముప్పు వాటిల్లుతుందన్నారు. పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు ఉన్నారు.

# కేంద్ర మాజీ మంత్రి జైపాల్‌రెడ్డికి ఘన నివాళులు



కేశంపేట, మేజర్‌న్యూస్ (జులై 28): కేంద్ర మాజీ మంత్రి, ఉత్తమ పార్లమెంటేరియన్ సూదిని జైపాల్‌రెడ్డి 6వ వర్ధంతి సందర్భంగా కేశంపేట మండల కేంద్రంలో సోమవారం కాంగ్రెస్ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జైపాల్‌రెడ్డి కేంద్ర మంత్రిగా దేశానికి, రాష్ట్రానికి చేసిన సేవలను కాంగ్రెస్ నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి తాండ్ర విశాలశ్రావణ్‌రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ భాస్కర్‌గౌడ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గూడ వీరేష్, మహిళ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు అనసూయమ్మ, నాయకులు శ్రావణ్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, సురేష్, పర్వతాలు, హరీష్‌రెడ్డి, మల్లేష్, భీమయ్య, మహేష్‌గౌడ్, కుమ్మరి నవీన్, సరికొండ రమేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో ప్రభుత్వ బాలుర గురుకుల పాఠశాల, కళాశాల సందర్శన

● వసతుల పరిశీలన...

● విద్యార్థులతో ముఖాముఖి.....



విద్యార్థులతో ముఖాముఖి తో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు.

**పరిగి. మేజర్ న్యూస్ (జూలై 28).** భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సోమవారం పరిగి పట్టణ అధ్యక్షుడు గుండేపల్లి బాలకృష్ణా రెడ్డి సమక్షంలో పరిగి పట్టణంలోని తుంకుల్ గడ్డ (విద్యారణ్యపురి) లో ప్రభుత్వ బాలుర గురుకుల పాఠశాల మరియు కళాశాలను సందర్శించి విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా బీజేపీ పట్టణ అధ్యక్షుడు గుండేపల్లి బాలకృష్ణా రెడ్డి మాట్లాడుతూ..... గురుకులంలో దాదాపు 400 మంది విద్యార్థులు ఈ గురుకులంలో చదువుకోవడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు సరైనటువంటి డార్మెడ్స్ రూమ్స్ లేకపోవటం తో పక్కన ఉన్న జూనియర్ కళాశాల యొక్క టీవీ హాల్ ప్రదేశంలో పడుకోవడం జరుగుతున్నది అని విద్యార్థులు తమ దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. ప్రస్తుతం ఉన్నటువంటి బిల్డింగు గత 48 సంవత్సరాల క్రితం నిర్మించినదై ఉండడం వలన అది పూర్తిగా శిథిలావస్థకు చేరుకోవడం వల్ల విద్యార్థుల యొక్క తరగతి గదుల పైపెచ్చులు పూర్తిగా ఊడిపోతున్నాయనిఆరోపించారు. కిటికీలకు రెక్కలు పూర్తిగా ఊడిపోయి ఉండటం, హాస్టల్ బిల్డింగ్ చుట్టూ ముట్టు సరియైన డ్రైనేజ్ వ్యవస్థ లేకపోవడం ద్వారా ఓపెన్ డ్రైనేజీ చెత్తాచెదారం కుప్పగా మారిపోవడం ద్వారా దోమలు విపరీతంగా ప్రజ్వలించి హాస్టల్ కిటికీలకు దోమతెరలు ఎక్కడ కూడా లేకుండా ఉండడం తద్వారా పిల్లలు తరచూ అస్వస్థతకు గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉండటం ద్వారా విద్యార్థులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాములు, తేళ్లు విరివిగా రావడం ద్వారా విద్యార్థులు భయభ్రాంతులకు గురవుతున్నారని, నాసిరకమైనటువంటి కూరగాయల సప్లై మరియు బియ్యం ఈ వర్షాకాలంలో సరిగ్గా రాకపోవడం విద్యార్థులకు సరియైనటువంటి భోజనం అందించకపోవడం, విద్యార్థులకు సరిపడా లెట్రిన్ %డ% బాత్రూమ్స్ వ్యవస్థ లేకపోవడం వలన విద్యార్థులు బయటికి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి కనీస మౌలిక వసతుల కోసం కొంత గ్రాంట్ ను రిలీజ్ చేసినట్లయితే విద్యార్థులకు సరైనటువంటి వసతులు ఏర్పాటు చేసి సైలనటువంటి విధంగా విద్యను అభ్యసించే దానికి సరైనటువంటి వాతావరణాన్ని ఏర్పాటు చేయాల్సినటువంటి బాధ్యత ప్రభుత్వం పైనఉందన్నారు. అదేవిధంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటయ్యి మూడవ సంవత్సరం గడుస్తున్నా పాతగా ఉన్నటువంటి జూనియర్ కళాశాలలోని తరగతి గదుల్లోనే డిగ్రీ విద్యార్థులకు విద్యను బోధిస్తా ఉన్నారు కాబట్టి ప్రభుత్వం డిగ్రీ కళాశాల కు శాశ్వతమైనటువంటి భవనాన్ని నిర్మించడంలో విఫలమైనటువంటి విషయాన్ని ప్రభుత్వానికి గుర్తు చేస్తున్నామని గత బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు పరిపాలించిన ఎక్కడ కూడా శాశ్వతమైనటువంటి విద్యా వ్యవస్థకు సంబంధించి ఎలాంటి నిర్మాణాలు చేపట్టలేదని అదే పద్ధతిని కొనసాగిస్తూనే ఇప్పుడు వచ్చినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం గత రెండు సంవత్సరాల నుంచి ప్రభుత్వంలో విద్యా మంత్రిత్వ శాఖను ముఖ్యమంత్రి దగ్గర ఉంచుకొని విద్యా వ్యవస్థను నీరు గార్చే ప్రయత్నం చేస్తుందన్నారు. తక్షణమే పరిగి పట్టణంలో ఉన్నటువంటి ఈ డిగ్రీ కళాశాల మరియు గురుకుల వ్యవస్థకు ఎమ్మెల్యే చొరవ తీసుకుని తక్షణమే మౌలిక వసతుల విషయమై మరియు శాశ్వత డిగ్రీ కళాశాల బిల్డింగ్ విషయమై ప్రభుత్వం ద్వారా మంజూరు చేయించాలని లేనిపక్షంలో భారతీయ జనతా పార్టీ ప్రజల పక్షాన విద్యార్థుల పక్షాన నిలబడి పోరాటం చేస్తామన్నారు. అదేవిధంగా ఇంటిగ్రేటెడ్ విద్యాలయాన్ని పరిగిలో శంకుస్థాపన చేసినటువంటి విషయాన్ని కూడా గుర్తు చేస్తూ అక్కడున్నటువంటి స్థలాన్ని పెద్ద ఎత్తున సేకరించి దానికి సరైనటువంటి ప్లానింగ్ ద్వారా ప్రభుత్వం ముందుకెళ్లాలని ఏదో తూతూ మంత్రంగా శిలాఫలకాలు వేసి ఉన్నటువంటి వాటికి ఏమో బిల్లింగ్ ఇవ్వకుండా నూతనంగా రూ .200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూలు ఏర్పాటు చేస్తామని శిలాఫలకాలు వేసి ప్రజలను మరొకసారి మోసం చేయాలని చూస్తే భారతీయ జనతా పార్టీ ఎట్టి పరిస్థితుల్లో సహించదు అనే విషయాన్ని హెచ్చరించారు. పరిగి నుంచి తుంకలు గడ్డ వచ్చే మార్గంలో ఉన్నటువంటి బ్రిడ్జి దగ్గర నూతనంగా ఏర్పాటు చేసినటువంటి డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా కొట్టుకొని పోయి అక్కడ ఉన్నటువంటి డ్రైనేజీ గోడలు మొత్తం కొట్టుకొని పోయినాయి కాబట్టి ఆర్ అండ్ బి షాక్ అని కూడా మేము కోరడమేమిటంటే తక్షణమే వాటి రిపేర్ చేయడం ద్వారా చాలా ప్రాణాలను కాపాడిన వాళ్ళు అవుతారని చెప్పేసి ముందస్తుగా ఆర్ అండ్ బి అధికారులకు కూడా మేము బిజెపి పార్టీ తరపున తెలియజేయడం జరుగుతోందన్నారు. భవిష్యత్తులో భారతీయ జనతా పార్టీ ప్రజల పక్షాన నిలబడి ప్రజల సమస్యల పైన వారి యొక్క గొంతు గా మారి ప్రభుత్వం పైన ఖచ్చితంగా కొట్లాడేటువంటి విషయం ఎక్కడ కూడా వెనక్కి తగ్గేది లేదు అని చెప్పేసి కరాకండిగా ప్రభుత్వాన్ని హెచ్చరిస్తా ఉన్నాం. ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పెంటయ్య గుప్తా , జిల్లా ఓబీసీ మోర్చా నాయకులు కాసుల శ్రీనివాస్, టీవీ నర్సింలు, జిల్లా కార్యవర్గ సభ్యులు డిజి ఆంజనేయులు, దోమ మండల అధ్యక్షులు కొత్తపల్లి మల్లేష్,శక్తి కేంద్ర ప్రముఖులు వార్ల ఆంజనేయులు, కోళ్ల నర్సింలు, సుల్తాన్పూర్ మహేందర్, పట్టణ ఉపాధ్యక్షులు కోస్గి మల్లేష్, వెంకట్ పటేల్,పట్టణ ప్రధాన కార్యదర్శులు నగేష్,ఎస్పీ శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి జై శ్రీరామ్, బూత్ అధ్యక్షులు జాక సురేష్, అజయ్ గుప్తా, తదితర బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



గురుకులంలో బియ్యం పరిశీలిస్తున్న బీజేపీ నాయకులు.

# దిర్సంపల్లి తాండాలో 6 మేకలు చోరీ



**దోమ, మేజర్న్యూస్ (జులై 28)**ః దోమ మండల పరిధిలోని దిర్సంపల్లి తండాలో కేతావత్ గేమ్య నాయక్ రైతు యొక్క పొలంలోని గుడిసే లో నుండి ఆదివారం రాత్రి 6 ఆరు మేకలు ఎత్తికెళ్ళినారు దొంగలు రైతు గేమ్య నాయక్ కుటుంబం పొలం పనులు చేసుకుంటూ మేకలు మేపుతూ జీవనం కొనసాగిస్తున్నారు. బ్రతుకుతెరువు కు ఉన్న మేకలు లేకపోవడంతో రైతు దీనస్థితి లో 1 లక్ష రూపాయల నష్టం జరిగినది తెలియజేశారు. మాకు ప్రభుత్వం ఆదుకోవాలి, దొంగ్గలను పట్టుకొని వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

# విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు కలిగి ఉండాలి

## నవీన ఆదర్శ ప్రిన్సిపాల్ డివి.నరేశ్‌రాజ్




**కొడంగల్, మేజర్న్యూస్ (జూలై 28):** విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు కలిగి ఉండాలని ప్రిన్సిపాల్ డివి.నరేశ్‌రాజ్ అన్నారు. సోమవారం స్థానిక నవీన ఆదర్శ ఉన్నత పాఠశాలలో స్కూల్ కౌన్సిల్ ఎన్నికలు నిర్వహించారు. హెడ్‌బాయ్, హెడ్‌గర్ల్స్, కెప్టెన్, వైస్ కెప్టెన్‌లను ప్రజా పద్ధతిలో ఎన్నికల నిర్వాహణ కోసం విద్యార్థులకు ఓటు హక్కు కల్పించారు. పోలింగ్ ఆఫీసర్, బూత్ ఏజెంట్‌లను ఏర్పాటు చేసి వారి ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. విద్యార్థి దశ నుంచే ఎన్నికలపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలనే ఉద్దేశంతో స్కూల్ కౌన్సిల్ ఎన్నికలు నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకులు డి.వెంకటయ్య, వైస్ ప్రిన్సిపాల్ సంతోష, ఉపాధ్యాయులు వేదావతి, శకుంతల, నాగేంద్రమ్మ, సునీత, మెహ్రాజీ, ప్రభాకర్, నజ్మీన్, అఫ్రా, మల్లికార్జున్, సంగీత, సరోజ, మల్లీశ్వరీ, ఫాతీమా తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలకతీతంగా కాలనీ అభివృద్ధికి కృషి చేయాలి

● శ్రీ సాయి నగర్ (ఈస్ట్) కాలనీ నూతన కమిటీని సన్మానించిన మాజీ కార్పొరేటర్ సుభాష్ నాయక్



**మేడిపల్లి మేజర్ న్యూస్ జూలై 28:** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్ మాజీ కార్పొరేటర్ సుభాష్ నాయక్ అన్నారు. ఈ మేరకు సోమవారం అయన కార్యాలయంలో శ్రీ సాయి నగర్ ఈస్ట్ కాలనీ నూతన కమిటీ ఏర్పడిన సందర్భంగా సుభాష్ నాయక్ నూతన కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీలకతీతంగా కాలనీ అభివృద్ధి లక్ష్యంగా అందరిని కలుపుకొని ఐక్యంగా కృషి చేయాలని సూచించారు. సాయి నగర్ కాలనీ ఈస్ట్ నూతన అధ్యక్షుడు కృష్ణ కాంత్,ప్రధాన కార్యదర్శి సంపత్ కుమార్ గౌడ్, కోశాధికారి యాకోబ్ రెడ్డి,సంయుక్త కార్యదర్శులు శ్రీనివాస్, సత్యనారాయణ, ఆర్గనైజింగ్ సెక్రటరీలు కోటేశ్వరరావు,మధు ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు




సీఐ శ్రీనాథ్‌కు ఫిర్యాదు చేస్తున్న యువజన కాంగ్రెస్ నాయకులు

**శామీర్ పేట,మేజర్ న్యూస్(జులై28):**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కరీంనగర్ జిల్లా హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ మేడ్చల్ జిల్లా శామీర్ పేట పోలీస్ స్టేషన్ లో సీఐ శ్రీనాథ్‌కు యూత్ కాంగ్రెస్ నాయకులు సోమవారం ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో మేడ్చల్ నియోజకవర్గ యువజన ఉపాధ్యక్షుడు తంటం రాము, ప్రధాన కార్యదర్శి కత్తి రమేష్,శామీర్ పేట మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బండి శ్రీకర్ రెడ్డి, యువజన నాయకులు ఉన్నారు.

# ముదిరాజ్ సింహగర్జనను జయప్రదం చేయాలి

## ముదిరాజ్ సంఘం రాష్ట్ర కార్యదర్శి కూర వెంకటయ్య



మాట్లాడుతున్న ముదిరాజ్ సంఘం రాష్ట్ర కార్యదర్శి కూర వెంకటయ్య

**కొడంగల్, జూలై 28 (మేజర్ న్యూస్):**

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ముదిరాజ్‌లను బీసీ డీ నుంచి ఏ గ్రూపులోకి మార్చాలని కోరుతూ ఆగస్టు 3న కొడంగల్ పట్టణం లోని రెడ్డి బసిరెడ్డి గార్డెన్లో నిర్వహించే ముదిరాజ్ సింహగర్జనను జయప్రదం చేయాలని రాష్ట్ర కార్యదర్శి కూర వెంకటయ్య పిలుపునిచ్చారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల మెనిఫెస్టోలో పొందుపర్చిన విధంగా ముదిరాజ్‌లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ఆగస్టు 3న జరిగే సింహగర్జనకు కొడంగల్ నియోజకవర్గంలోని ముదిరాజ్ సోదరులు, నాయకలు అధిక సంఖ్యలో తరలి రావాలని కోరారు. సమావేశంలో ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# విలువలతో కూడిన రాజకీయాలకు కేంద్రబిందువు దివంగత సూధిని

▶▶ మాడ్గులలో ఘనంగా కేంద్ర మాజీ మంత్రి సూధిని జైపాల్‌రెడ్డి 6వ వర్ధంతి

▶▶ సూధిని విగ్రహానికి కాంగ్రెస్ మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకుల నివాళులు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 28): నాలుగు పర్యాయాలు శాసనసభ్యులుగా, పలుమార్లు పార్లమెంట్, రాజ్యసభ సభ్యులుగా, కేంద్రమంత్రిగా రాష్ట్రంలో, కేంద్రంలో ఉన్నతపదవులు అధిరోహించి మచ్చలేని నేతగా గుర్తింపు పొందిన గొప్ప నాయకులు దివంగత సూధిని జైపాల్‌రెడ్డి అని కాంగ్రెస్ మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు అన్నారు. విలువలతో కూడిన రాజకీయాలు సల్పి ఉత్తమ పార్లమెంటేరియన్‌గా అవార్డుదక్కించుకున్న ఆయన జీవితం ఆదర్శప్రాయమని వారు కొనియాడారు. మాడ్గుల మండల కేంద్రంలో సోమవారం కేంద్ర మాజీ మంత్రి దివంగత సూధిని జైపాల్‌రెడ్డి 6వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపిపి అన్నెపాక జంగయ్య, మాడ్గుల మాజీ ఎంపిటిసిలు కొత్త పాండుగౌడ్, ముదెంటి దేవయ్యగౌడ్, మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్యగౌడ్,మాజీ ఉపసర్పంచ్ అన్నెపాక (మిద్దె) రాములు, ఏఎమ్‌సి డైరెక్టర్ పల్లె జంగయ్యగౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూధిని శరత్‌రెడ్డి, సూధిని శ్రవణ్‌రెడ్డి, మసున విష్ణునేత, రేవంత్‌మిత్రమండలి అధ్యక్షులు జింకల భాస్కర్, సూధిని అభిమానులు పులికంటి లక్ష్మయ్య, అన్నెపాక నర్సింహ్మ తదితరులు పెద్ద సంఖ్యలో హాజరై సూధిని విగ్రహానికి పూలమాలలు వేసి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాల హాయంలో ముఖ్యమంత్రి అయ్యే అవకాశం వచ్చినా తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో సూధిని పోశించిన భూమిక మరువలేనిదన్నారు. ఉత్తమ సేవలతో ప్రజల హృదయాల్లో చిరస్థాయి ముద్రవసుకున్న జైపాల్‌రెడ్డి మాడ్గులకు జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చారని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు, సూధిని అభిమానులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (జులై 28) : మండల పరిదిలోని ఖానాపూర్ గ్రామానికి చెందిన బోజ్జ రఘుమారెడ్డి మృతి చెందడం జరిగింది. సోమవారం తెల్ల వారు జామున హైదరాబాద్‌లోని తన నివాసంతో బోజ్జ రఘుమా రెడ్డి (ఖానాపూర్ మాజీ సర్పంచ్ వెంకట రాంరెడ్డి చిన్నానా) మృతి చెందగా రఘుమారెడ్డి మృతి విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణ రెడ్డి రఘుమారెడ్డి పార్థివా దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయనతో పాటు సోదరులు వెంకట రెడ్డి, దశరథరాంరెడ్డి, వెంకట్రాంరెడ్డి తదితరులు ఉన్నారు.

# కేంద్ర మాజీ మంత్రి జైపాల్ రెడ్డికి ఘన నివాళి



ఆమనగల్లు మేజర్ న్యూస్ (జూలై 28) దివంగత కేంద్ర మాజీ మంత్రి ఉత్తమ పార్లమెంట్ అవార్డు గ్రహీత. మాడుగుల ముద్దుబిడ్డ సూదిని జైపాల్ రెడ్డికి సోమవారం ఆమనగల్లు పట్టణంలో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నివాళులర్పించారు. ఆయన 6వ, వర్ధంతిని పురస్కరించుకొని పట్టణంలోని రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ఆయన నిర్వహించిన కీలక పాత్ర మరువలేనిదని వారు కొనియాడారు. కేంద్రంలో ఆయన చేపట్టిన మంత్రి పదవులకు వన్నెతెచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందని వారు పేర్కొన్నారు. కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధిలో ఆయన కీలక భూమిక పోషించి ఢిల్లీకి రాజునైన తాను మాడుగుల ముద్దుబిడ్డనని పదేపదే చెబుతూ కేంద్ర మంత్రిగా నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయించారని వారు పేర్కొన్నారు. ఆయన లేని లోటు నియోజకవర్గ ప్రజలకు తీరని లోటుగా మిగిలిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ చైర్మన్ యాట గీత, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ, నాయకులు మానయ్య, జగన్, మల్లయ్య, మైసయ్య, దశరథం, శ్రీకాంత్, కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నరసింహ, అలీం, అంజద్, నాసర్, విజయ్, రవి పాల్గొన్నారు.

# మండల రైతులకు సరిపడేంత యూరియా అందుబాటులో ఉంది

★సింగిల్‌విండోతో పాటు ఆధీకృత డీలర్ షాపుల్లో 151. 935 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు ★యూరియాకై రైతులు ఆందోళన చెందాల్సిన పనిలేదు : మాడ్గుల ఏ.ఓ అరుణకుమారి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 28): మాడ్గుల మండలంలోని ఆధీకృత డీలర్ షాపులు, సింగిల్‌విండోతో పాటు ప్రైవేటు డీలర్ల వద్ద 151.935 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉన్నట్లు మండల వ్యవసాయాధికారిణి అరుణకుమారి తెలిపారు. యూరియా కొరకు రైతులెవరు ఆందోళన చెందాల్సిన పనిలేదని ఆమె పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం మండలంలోని ఆయా డీలర్‌షాపులు, సింగిల్‌విండో కార్యాలయంలో అందుబాటులో ఉన్న యూరియా వివరాలను వెల్లడిస్తూ మాడ్గుల సింగిల్‌విండోలో 25.2 టన్నుల యూరియా, ఆధీకృత డీలర్‌షాపు మాడ్గులలో 25.2 టన్నుల యూరియా, మాడ్గుల మనగ్రోమోర్ లో 29.65 టన్నుల యూరియా అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. అదేవిధంగా శ్రీరామ ట్రేడర్స్‌లో 3 టన్నులు, శ్రీనివాస ట్రేడర్స్‌లో 55.845 టన్నుల యూరియా, సూర్య అగ్రిషాప్‌లో 10.035 టన్నులు,శ్రీ మహేంద్ర లో 3 టన్నుల యూరియా మొత్తంగా 151.935 మెట్రిక్ టన్నుల యూరియా సోమవారం నాటికి అందుబాటులో ఉన్నట్లు, రైతులు అపోహలను నమ్మి ఆందోళనకు గురికావద్దని ఏఓ అరుణకుమారి కోరారు. అదే విధంగా మాడ్గుల సింగిల్‌విండోలో ఇప్పటివరకు 250 మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు అందజేసినట్లు, సోమవారం 25 మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు పంపిణీ చేసినట్లు సింగిల్‌విండో చైర్మన్ సూధిని తిరుమల్‌రెడ్డి, ఇంచార్జ్ సిఇఓ చంద్రయ్యలు ఒక ప్రకటనలో తెలిపారు. సింగిల్‌విండోకు రైతుల అవసరాలకు అనుగుణంగా మరో 25 మెట్రిక్ టన్నుల యూరియా రావాల్సి వున్నదని, రైతులు ఆందోళన చెందాల్సిన పనిలేదని వారు ఆ ప్రకటనలో కోరారు.

# రోస్టర్ పాయింట్ల కేటాయింపుల్లో మాలలకు తీరని అన్యాయం

**-మాల మహానాడు జిల్లా అధ్యక్షులు మహేష్**



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 28) ఃఎస్సీ వర్గీకరణ రోస్టర్ పాయింట్ల కేటాయింపుల్లో మాలలకు తీరని అన్యాయం జరిగిందని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు మహేష్ అన్నారు. మాలలకు జరిగిన అన్యాయంపై సోమవారం రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... భారత అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన సూచనలను పట్టించుకోకుండా 2011జనాభా లెక్కలను తీసుకోవడంతో పాటు సరైన ఎంపరికల్ డేటా తీసుకోకుండా జస్టిస్ షమీం అఫ్తార్ ఇచ్చిన తప్పుడు నివేధిక ఆధారంగా ఎస్సీలను కులాల వారిగా వర్గీకరించి తీరని అన్యాయం చేశారని మండిపడ్డారు. మాలలతో పాటు మరో 25అనుబంధ కులాలను గ్రూప్-3లో చేర్చి 5శాతం రిజర్వేషన్ కల్పించడం జరిగిందన్నారు. ఈ 5శాతం విద్యా, ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్ అందకుండా రోస్టర్ విధానాన్ని రూపొందించారు. రోస్టర్ విధానంతో మాల, మాల అనుబంధ కులాలుగా ఉన్న గ్రూప్-3 వారికి తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. రోస్టర్ పాయింట్లను సవరించేవరకు ఉద్యోగ నోటిఫికేషన్లను నిలిపివేయాలన్నారు. దళితుల జనాభా దామాషా ప్రకారం 18శాతానికి రిజర్వేషన్ పెంచాలని డిమాండ్ చేశారు. డా.బీఆర్ అంబేద్కర్ అభయ హస్తం పథకాన్ని వెంటనే ప్రారంభించాలన్నారు. ఈకార్యక్రమంలో మాల మహానాడు షాద్‌నగర్ డివిజన్ ఉపాధ్యక్షులు సున్నపు నర్సింహ్మ, విద్యార్థి డివిజన్ నాయకులు మల్లేష్,ఫరూక్‌నగర్ మండల అధ్యక్షులు శేఖర్, నాయకులు శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# మాజీ మంత్రి కేటీఆర్‌ని కలిసిన రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి



ఆమనగల్లు మేజర్ న్యూస్ (జూలై 28) : మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని సోమవారం రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి హైదరాబాద్ లోని నంది నగర్ కాలనీలో ఉన్న ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ తో రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, అభ్యర్థుల ఎంపిక ప్రక్రియతో పాటు, పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం శ్రేణులు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని కేటీఆర్ సూచించినట్లు గోలి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్ల మొదటివిడత బిల్లుల విడుదలతో లబ్ధిదారుల్లో ఆనందం



కొత్తూర్, మేజర్‌న్యూస్ (జూలై 28): కొత్తూర్ మండలం గూడూరు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మొదటివిడత బిల్లు లక్ష రూపాయలు విడుదల కావడంతో లబ్ధిదారులంతా ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సొంతింటి నిర్మాణానికి ప్రభుత్వ తోడ్పాటుకొరకు గత పదేండ్ల కాలంగా ఎదురుచూడగా కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం ఎన్నికలకు ఇచ్చిన హామి మేరకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరుచేసి ఇంటి నిర్మాణ పురోగతిని బట్టి బిల్లులు బ్యాంకు ఖాతాల్లో జమచేసి ఆదుకుంటున్నట్లు వారు కొనియాడుతూ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డికి, తమకు ఇండ్లు మంజూరుకు కృషిచేసిన షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు చాకలి రాంచందర్, పెండ్లిమడుగు మమత, బంటారం సముద్ర , గ్రామ కార్యదర్శి దీపిక, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ ఉప సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా, కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు సిద్దు గౌడ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# సిపిఎస్‌ను రద్దు చేసి ఓపిఎస్‌ను అమలుచేయాలి

- పి అర్ సి నీ వెంటనే ప్రకటించి అమలుచేయాలి
- పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి
- తపస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కోట్ల కాశీ రావు





జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జూలై:28): రాష్ట్ర ప్రభుత్వ ము సి పి ఎస్ ను రద్దు చేసి. పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని జిల్లా అధ్యక్షులు కోట్ల కాశీ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నూతన పి అర్ సి నీ వెంటనే అమలు చేయాలన్నారు. గత ఎమ్మెల్యే ఎలక్షన్లలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఆయన తెలిపారు. ఈ రోజు మండల పరిధిలోని వివిధ పాఠశాలలోని ఉపాధ్యాయుల తో తపష్. నమోదు కార్యక్రమంలో భాగంగా కాశీ రావు తెలిపారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే పెండింగులో ఉన్న 5. డీ. ఏ తో పాటు పెండింగులో ఉన్న బిల్లులు విడుదల చేయాలని ఆయన కోరారు. ఎస్ ఎస్ ఏ . ఉద్యోగులకు సమ్మె కాలపు వేతనాలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. మండల పరిధిలో నీ అన్ని పాఠశాలల్లో కలిగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే బర్తిచేయలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ప్రధాకార్యదర్శి పూజారి రమేశ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సి. జనార్ధన్ రెడ్డి, తాపస్ మండల అధ్యక్షుడు వై. విఠల్, ప్రధాకార్యదర్శి లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులో ఎరువులుమండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్ గౌడ్





ఆమనగల్లు మేజర్ న్యూస్ (జూలై 28) రైతులకు అవసరమైన ఎరువులు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. పట్టణ కేంద్రంలోని ఎరువుల దుకాణాలను సోమవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడారు ప్రస్తుతం సాగుచేసిన పంటలకు అవసరమైన ఎరువులను ప్రభుత్వం సరఫరా చేసిందన్నారు. ఎరువులు విక్రయించే డీలర్లు కచ్చితంగా రైతు పట్టధరుపాసుపుస్తకం, ఆధార్ కార్డు తో పాటు, సాగు చేసిన పంట వివరాలను నమోదు చేసుకోవాలని ఆదేశించారు. మండలంలో 150 టన్నుల కాంప్లెక్స్ ఎరువులు, 70 టన్నుల డిఏపి, 129 టన్నుల యూరియా అందుబాటులో ఉన్నాయని ఆయన వివరించారు. రైతులు ఎవరు ఆందోళనకు చెందవద్దని తమ విస్తీర్ణం, మరియు సాగుకు అనుకూలంగా యూరియా గాని, కాంప్లెక్స్ ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఎరువుల కొరత ఉందని సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు ప్రచారాలను, పుకార్లను, నమ్మవద్దని రైతులకు చెప్పారు.

## ప్రభుత్వం రైతులకు పాల బిల్లులు సకాలంలో అందించేలా చూడాలి

**తెలంగాణ విజయ డైరీ చైర్మన్ అమిత్ రెడ్డిని కలిసిన రాంపూర్ గ్రామ విజయ డైరీ సొసైటీ చైర్మన్ హరి మోహన్ రెడ్డి**



తలకొండపల్లి, మేజర్ న్యూస్ (జులై 280) : మండల పరిదిలోని రాంపూర్ గ్రామానికి చెందిన విజయ డైరీ సొసైటీ చైర్మన్ హరి మోహన్ రెడ్డి సోమవారం తెలంగాణ రాష్ట్ర విజయ డైరీ చైర్మన్ అమిత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ఉన్న విజయ పాల డైరీలకు పాల నాణ్యతను తీసే మిషన్లను ప్రభుత్వం అందజేయాలని కోరారు. గ్రామాలలో మిషన్లు, పాల క్యాన్లు, సరిపడా అందుబాటులో లేకపోవడంతో పాల సెంటర్ల నిర్వాహకులం ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆయన దృష్టికి తీసుకు వెళ్ళారు. రైతులకు పాల బిల్లులు సకాలంలో ప్రభుత్వం చెల్లించేలా చూడాలని కోరారు. అదేవిధంగా నాలుగు రూపాయల ఇన్సెంటివ్ ఎప్పటికప్పుడు పాడి రైతులకు అందేలా చూడాలని కోరారు. వ్యవసాయానికి అనుబంధంగా ఉన్న పాడి పరిశ్రమను మరింత అభివృద్ధి చేసేలా తగిన కృషి చేసి, అత్యదిక నిధులు కేటాయించాలని వారు కోరారు. హరి మోహన్ రెడ్డి వన్నపానికి స్పందించిన రాష్ట్ర చైర్మన్ సకాలంలో బిల్లులు, మిషన్లలు, పాల క్యాన్ లు ప్రతి సెంటర్‌కు అందేల చూస్తానని చైర్మెన్ హామీ ఇచ్చినట్లు హరామోన్‌రెడ్డి తెలిపారు.

### బాదిత కుటుంబాన్ని పరమార్శించి బిఆర్ఎస్ నాయకులు



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (జులై 28) : మండల పరిదిలోని చుక్కపూర్ గ్రామ పంచాయతికి చెందిన కడారి తిరుపతి గత వారం రోజుల క్రితం పాము కాటుతో మృతి చెందాడు. తిరుపతి మృతి విషయం చుక్కపూర్ బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు మలేష్ ద్వారా తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ 3వేల రూపాయలు, ఆమనగల్ మార్కెట్ మాజీ చైర్మన్, చుక్కాపూర్ మాజీ ఎంపీటీసీ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి 3వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చుక్కపూర్ పిఏసీఎస్ డైరెక్టర్ మావిలపల్లి వెంకటరెడ్డి, చుక్కపూర్ రైతు గ్రామ కమిటీ అధ్యక్షుడు గుమ్మకొండ మల్ రెడ్డి, బాల మల్లయ్య, యాదయ్య, కృష్ణ, నరేష్ రెడ్డి, విష్ణు, శ్రీను రాములు, దశరథ్, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి బాలునాయక్ ఆర్థిక సహాయం



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 28): మాడ్గుల మండలం నర్సంపల్లి గ్రామపంచాయతి పరిధిలోని జాల్వంపుతాండకు చెందిన నేనావత్ పాండు గతకొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ ఆదివారం రాత్రి మృతిచెందాడు. ఈమేరకు విషయం తెలుసుకున్న లంబాడహక్కుల పోరాటసమితి జాతీయ ఉపాధ్యక్షులు, మాడ్గుల మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు నేనావత్ బాలునాయక్ పాండునాయక్ మృతిపట్ల సంతాపం వ్యక్తం చేస్తూ సోమవారం స్థానిక నాయకుల ద్వారా మృతుడి కుటుంబీకులకు 3వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. నివాళులర్పించిన వారిలో ఎల్‌హెచ్‌పిఎస్, కాంగ్రెస్ నాయకులు బోద్యనాయక్, హరిలాల్ నాయక్, నేనావత్ రవినాయక్, సంగు, శంకర్, రవినాయక్, అరుణ్‌నాయక్ తదితరులు ఉన్నారు.

## సొంత అక్కనే హతమార్చిన తమ్ముడు



కొత్తూర్, మేజర్‌న్యూస్ (జూలై 28): కుటుంబీకులకు ఇష్టం లేని వ్యక్తితో ప్రేమలో ఉన్నదన్న కోపంతో సొంత అక్కనే తమ్ముడు హతమార్చిన ఘటన కొత్తూర్ మండలం పెంజర్లలో సోమవారం చోటుచేసుకున్నట్లు కొత్తూర్ సి.ఐ నర్సింహ్మారావు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు పెంజర్లకు చెందిన మేస్త్రీ పనిచేసే దేశాల రాఘవేందర్‌కు రుచిత (21), రోహిత్ (19) సంతానం. కాగా రుచిత అదే గ్రామానికి చెందిన ఈర్లపల్లి దినేష్‌తో ప్రేమలో ఉన్నట్లు తెలుసుకున్న కుటుంబీకులు గతంలో పెద్దల సమక్షంలో పంచాయతి నిర్వహించి దినేష్‌ను మందలించినట్లు చెపాపరు. కొంతకాలం దినేష్‌తో రుచిత మాట్లాడలేదని, సోమవారం ఉదయం తల్లి తండ్రులు పనికి వెళ్ళగా ఇంట్లో మృతురాలు రుచితతో పాటు తన తమ్ముడు రోహిత్ ఉండగా రుచితకు దినేష్ ఫోన్ చేసి మాట్లాడుతుండం గమనించిన రోహిత్ ఆమెతో గొడవపెట్టుకొని గొంతు నులిమి, ఏదో వైర్‌తో ఆమె గొంతుచుట్టూ బిగించగా తన కుమార్తె రుచిత మృతిచెందినట్లు తండ్రి దేశాల రాఘవేందర్ తన కుమారుడు రోహిత్‌పై అనుమానం వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సి.ఐ వెల్లడించారు. ఈమేరకు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సి.ఐ నర్సింహ్మారావు వివరించారు.

### కుటుంబ కలహాలు, ఆర్థిక ఇబ్బందులతో ఓ వ్యక్తి ఆత్మహత్య



శంకర్పల్లి మేజర్ న్యూస్ (జూలై 28) కుటుంబ కలహాలు, ఆర్థిక ఇబ్బందులతో ఓ వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన శంకరపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. శంకర్పల్లి సిఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం శంకర్పల్లి మండలంలోని పర్వేద గ్రామానికి చెందిన చాకలి వెంకటేష్ (24), గత కొన్ని రోజుల నుండి కుటుంబ కలహాలు మరియు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాడు. ఆదివారం రోజున రాత్రి 9 గంటలకు ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు శంకర్పల్లి సిఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

## సీత్లాభవాని అనుగ్రహంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

- నార్లకుంటతాండలో ఘనంగా సీత్లాభవాని ఉత్సవాలు
- ముఖ్య అతిధిగా హాజరై పూజలు నిర్వహించిన కడ్తాల్ మాజీ జడ్‌పిటిసి జర్పుల దశరథ్‌నాయక్



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జూలై 28): సీత్లాభవాని అనుగ్రహంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కడ్తాల్ మాజీ జడ్‌పిటిసి, ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్‌నాయక్ ఆకాంక్షించారు. సీత్లా ఉత్సవాల విజయవంతానికి, గిరిజన, బంజారాల సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు తనవంతు తోడ్పాటునందిస్తానని ఆయన పేర్కొన్నారు. కడ్తాల్ మండలం నార్లకుంటతాండలో సోమవారం సీత్లాభవాని మాత ఉత్సవాలను వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ జడ్‌పిటిసి దశరథ్‌నాయక్ ముఖ్య అతిధిగా హాజరై స్థానిక నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, తాండవాసులతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జడ్‌పిటిసిని నాయకులు, తాండవాసులు తలపాగ, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పూజా దేవా, మాజీ ఎంపీటీసీ ప్రియా రమేష్, నాయకులు హానీయా, రామచందర్, యాదయ్య, హరికిషన్, బిచ్చ, మహేష్, నట్రాజ్, రమేష్, రవి, యాదయ్య, భాస్కర్, శ్రీను, వినోద్, గణేష్, రమేష్, హరి, రూప్ సింగ్, శ్రీను భక్తులు, తాండవాసులు తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుడి ఇంటి నిర్మాణానికి బాల్యమిత్రుని చేయూత



ఆమనగల్లు మేజర్ న్యూస్ (జూలై 28) : స్నేహమేరా జీవితం స్నేహమేరా శాశ్వతం అన్నాడు ఓ సినీ కవి అందుకు నిదర్శనమే ఈ సంఘటన, స్నేహమంటే ఆడుకోవడం కాదు, అవసరానికి సాయం చేయడమేనని నిరూ పించారు. మండలంలోని శెట్టిపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఎగిరిశెట్టి గోదాదేవి సత్యం చిన్ననాటి మిత్రుడు జవ్వాజి వెంకటేష్ ఇటీవల తన ఇంటి నిర్మాణానికి పూనుకున్నాడు. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న వెంకటేష్ తన స్నేహితుడు సత్యం ను కలిసి తన ఆర్థిక ఇబ్బందుల లు, సమస్యలను వివరించాడు. వెంటనే స్పందించిన ఎగిరిశెట్టి సత్యం అతని ఇంటి నిర్మాణానికి 100సిమెంట్ బస్తాలను అందజేశారు. ఈ సందర్భంగా తన చిన్ననాటి స్నేహితుడు సహాయం చేయడం పట్ల తోటి స్నేహితులు సత్యం కు అభినందనలు తెలిపారు.